
# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 05-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:275 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సరిహద్దుల వైపు కదులుతున్న పాక్

భారత్ పాక్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను పాకిస్థాన్ మరింత పెంచుతోందని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషీ మీడియాకు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై శనివారం ఉదయం ఆర్మీ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ వాస్తవాలను మీడియా ముందు పెట్టింది.




### భారత యూజర్లకు ఓపెన్‌ఏఐ

# బంపర్ ఆఫర్

- 12 నెలల పాటు చాట్‌జీపీటీ గో సబ్‌స్క్రిప్షన్ ఉచితం
- నవంబర్ 4 నుంచి అందుబాటులోకి రానున్న ఆఫర్
- జీపీటీ-5 యాక్సెస్, ఇమేజ్ జనరేషన్ వంటి ప్రీమియం ఫీచర్లు

న్యూఢిల్లీ,నవంబర్4,(నిజం చెపుతాం)
ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఓపెన్‌ఏఐ భారత యూజర్లకు ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తన పాపులర్ ఏఐ టూల్ అయిన చాట్‌జీపీటీకి చెందిన 'చాట్‌జీపీటీ గో' సబ్‌స్క్రిప్షన్‌ను 12 నెలల పాటు పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు తెలిపింది. ఈ ప్రత్యేక ప్రమోషన్ నేటి (నవంబరు 4) నుంచి ప్రారంభమవుతుంది.



### పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ

# సహకారం ఉంటుంది

- తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ
- ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,నవంబర్4,(నిజం చెపుతాం)
అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది.

### కిషన్ రెడ్డి, బీఆర్ఎస్

# కుమ్మక్కయ్యారు

- బీజేపీని బీఆర్ఎస్-2గా మార్చేశారని తీవ్ర విమర్శలు
- జూబ్లీహిల్స్‌లో బీజేపీకి 10 వేల ఓట్లు కూడా రావని సవాల్
- జూబ్లీహిల్స్‌లో బీజేపీకి ఎన్ని ఓట్లు వస్తాయో జోస్యం చెప్పిన పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,నవంబర్4,(నిజం చెపుతాం)



కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి బీఆర్ఎస్‌తో నేరుగా కుమ్మక్కయ్యారని, బీజేపీ వ్యవస్థను 'బీఆర్ఎస్-2'గా మార్చేసి వారికి హ్యాండోవర్ చేశారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన ఆరోపణలు చేశారు. కిషన్ రెడ్డి ప్రచార సరళి "దింపుడు గళ్లం ఆశ"లా ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థికి 10 వేల ఓట్ల కంటే ఎక్కువ రావని తాను సవాల్ విసురుతున్నట్లు పొన్నం స్పష్టం చేశారు. "గత ఎన్నికల్లో మీరు బీఆర్ఎస్ మద్దతు తీసుకున్నారు. ఇప్పుడు దానికి గురుభక్తిగా ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు లోపాయికారీగా మద్దతు తెలుపుతున్నారని జూబ్లీహిల్స్‌లో బహిరంగంగా చర్చ జరుగుతోంది" అని పొన్నం అన్నారు.కేంద్ర మంత్రిగా, సికింద్రాబాద్ ఎంపీగా పదేళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఏం చేశారో చెప్పగలరా? అని పొన్నం ప్రభాకర్ సూటిగా ప్రశ్నించారు."ఇప్పటికైనా కిషన్ రెడ్డి నిజాయతీగా వ్యవహరించాలి. సొంత పార్టీ అభ్యర్థిని మోసం చేయకుండా, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చెబుతున్నట్టుగా నిబద్ధతతో పనిచేయాలని డిమాండ్ చేస్తున్నాను" అని పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఈ ఆరోపణలతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల రాజకీయాలు మరింత వేడెక్కాయి.



### మేం ఎప్పుడూ అణ్వాయుధాలను

# పునరుద్ధరించబోం

- అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాకిస్థాన్ కాదని వ్యాఖ్య
- అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగా తాము ఉండబోమన్న పాక్

నవరంబర్4,(నిజం చెపుతాం)
పాకిస్థాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం స్పందించింది. తామెప్పుడూ ఇతర దేశాల కంటే ముందు అణ్వాయుధాలను పునరుద్ధరించబోమని స్పష్టం చేసింది. రష్యా, చైనా, ఉత్తర కొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని ట్రంప్ ఇటీవల అన్నారు.

# భారత విద్యార్థులకు కెనడా షాక్

- ఆగస్టులో 74 శాతం భారతీయ దరఖాస్తుల తిరస్కరణ
- గతేడాదితో పోలిస్తే భారీగా పెరిగిన రిజెక్షన్ రేటు
- వీసా మోసాలను అరికట్టేందుకే ఈ చర్యలన్న కెనడా ప్రభుత్వం




న్యూఢిల్లీ,నవంబర్4,(నిజం చెపుతాం)
ఉన్నత విద్య కోసం కెనడా వెళ్లాలనుకుంటున్న భారతీయ విద్యార్థులకు ఆ దేశ ప్రభుత్వం గట్టి షాక్ ఇస్తోంది. ఒకప్పుడు భారతీయ విద్యార్థులకు ప్రధాన గమ్యస్థానంగా ఉన్న కెనడా, ఇప్పుడు వారి దరఖాస్తులను పెద్ద ఎత్తున తిరస్కరిస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో భారతీయ విద్యార్థులు చేసుకున్న స్టడీ పర్మిట్ దరఖాస్తులలో ఏకంగా 74 శాతం తిరస్కరణకు గురైనట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023 ఆగస్టులో ఇది కేవలం 32 శాతంగా ఉండటం గమనార్హం.

# విశాఖలో భూ ప్రకంపనలు

- గాజువాక, మధురవాడ సహా పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
- కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- నిద్రలో ఉలిక్కిపడి బయటకు పరుగులు తీసిన ప్రజలు



విశాఖపట్నం నగరంలో మంగళవారం తెల్లవారుజామున స్వల్ప భూకంపం సంభవించింది. నగర ప్రజలు గాఢ నిద్రలో ఉండగా, భూమి కొన్ని సెకన్లపాటు కంపించడంతో భయాందోళనలకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళితే, ఈరోజు తెల్లవారుజామున 4:16 నుంచి 4:20 గంటల మధ్య ఈ భూ ప్రకంపనలు సంభవించాయి. గాజువాక, మధురవాడ, రిషికొండ, భీమిలి, కైలాసపురం, మహారాణిపేట, విశాలాక్షినగర్, అక్కయ్యపాలెం తదితర ప్రాంతాల్లో భూమి కంపించినట్లు స్థానికులు పేర్కొన్నారు.



### ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో

# ఘోర రైలు ప్రమాదం

- ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొన్న ప్యాసింజర్ రైలు
- గూడ్స్ రైలుపైకి ఎక్కిన ప్యాసింజర్ రైలు కోచ్
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

నవరంబర్4,(నిజం చెపుతాం)
ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు.


### బీహార్‌లో నేటితో ముగిసిన తొలి దశ

# ఎన్నికల ప్రచార పర్వం

- బీహార్ లో నవంబరు 6న తొలి దశ పోలింగ్
- ఎన్డీఏ ప్రభంజనం ఖాయమంటున్న బీజేపీ
- బీజేపీ, మిత్ర పక్షాల నేతల్లో ఉత్సాహం తొలి దశ ఎన్నికల ప్రచార పర్వం




నవరంబర్4,(నిజం చెపుతాం)
బీహార్ అసెంబ్లీ తొలి విడత ఎన్నికల ప్రచార పర్వానికి మంగళవారం సాయంత్రంతో తెరపడింది. తొలి దశ ఎన్నికల పోలింగ్ నవంబరు 6న జరగడనుంది. ఈ దశలో ఎన్డీఏ కూటమికి అనుకూలంగా బలమైన గాలి వీస్తోందని, విజయం తమదేనని బీజేపీ పూర్తి ధీమా వ్యక్తం చేసింది. ఈ ఎన్నికలను ప్రజలు సుపరిపాలన, అరాచక పాలన మధ్య పోరాటంగా చూస్తున్నారని బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ నేత రోహన్ గుప్తా మాట్లాడుతూ.. "బీహార్‌లో పరిస్థితి స్పష్టంగా ఉంది. ఎన్డీఏకు అనుకూలంగా ప్రభంజనం కనిపిస్తోంది. ప్రజలు ఈ ఎన్నికలను 'జంగిల్ రాజ్', అభివృద్ధి మధ్య పోరుగా భావిస్తున్నారు. విజయం కచ్చితంగా అభివృద్ధి, సుపరిపాలనదే. 20 ఏళ్ల సుపరిపాలనను, అంతకుముందున్న 'జంగిల్ రాజ్'ను ప్రజలు చూశారు. ఆ చీకటి రోజులను వారెప్పటికీ మరిచిపోరు. ఎన్డీఏ హయాంలో కొనసాగుతున్న అభివృద్ధిని కొనసాగించాలని వారు కోరుకుంటున్నారు. 'జంగిల్ రాజ్'ను తిరస్కరించి, స్థిరత్వం కోసం ఎన్డీఏకు ఓటు వేస్తారు" అని ఆయన అన్నారు.



### తెలంగాణకు మూడు రోజుల

# వర్ష సూచన

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన అందించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది.వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ తీరానికి ఆనుకొని మధ్య బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తులో మరో ఆవర్తనం ఏర్పడింది. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణలో వాతావరణం మారిందని, వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు వివరించారు.

# నారాయణపురం మండల కేంద్రంలో కోతుల బెడద

**- రక్షించండి మహా ప్రభో అని వేడుకున్న ప్రజలు**





సంస్థాన్ నారాయణపురం,నవంబర్04,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాసమల్ల శివ స్వామి,తన స్వగృహంలో పనిచేసుకుంటూ ఉండగా అకస్మాత్తుగా కోతుల గుంపు దాడి చేయడం జరిగింది.ఈ పరిణామంలో ఆయన జారీ కింద పడగా తలకు ఇతర భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ పరామర్శించారు.గత రెండు మూడు నెలలుగా కోతుల దాడులు అధికం అవుతున్నాయని,పలువురు గాయాలపాయాలయ్యారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అంతటి స్వామి గౌడ్,ఏపూరి శివయ్య,రాసమల్ల వీరయ్య,తదితరులు పరామర్శించారు.

# పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- సీఎంఆర్ రైస్ డెలివరీ లో అగ్రస్థానంలో నిలిచిన పెద్దపల్లి**



రామగుండం నవంబర్ 4, (నిజం న్యూస్)2024-25 ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2024-25 ఖరీఫ్ పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి, సంబంధిత అధికారులు,రైస్ మిల్లర్ల యాజమాన్యం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఖరీఫ్ 2024 సీజన్ సంబంధించి 99.5 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి, సీఎంఆర్ డెలివరి లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో.. నిలిచిందని,దీనికి కృషి చేసిన మిల్లర్లకు, అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.జిల్లాలోని,11 రైస్ మిల్లుల పరిధిలో మరో 29 ఏసికే రైస్ సరఫరా పెండింగ్ ఉందని,పెండింగ్ రైస్ డెలివరీ కూడా గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.రబీకి సంబంధించి రైస్ డెలివరీ కూడా గడువు లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కేటాయింపు కు బ్యాంకు గ్యారంటీ అందించడం తప్పనిసరిగా ఉందని కలెక్టర్ తెలిపారు. మిల్లర్లందరు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని,కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో..జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,మేనేజర్ శ్రీకాంత్,రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో నర్సంపేట పట్టణం

**- పారిశుద్ధ్య పనులను తక్షణమే చేపట్టాలి**
**- కుక్కల కోతుల బెడదను తక్షణమే నివారించాలి**
**- మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన ఎం సిపిఐనాయకులు**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 4 నిజం న్యూస్ నర్సంపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సంపత్ కు ఎం సిపిఐ %ళ%యు%రి% పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎంసీ పి ఐ %ళ%యు%రి% రాష్ట్ర నాయకురాలు వంగల రాగ సుధా ,,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని , కాలువల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తీయకపోవడం మూలంగా వర్షాల వల్ల నీరు పొంగి ఇళ్లలోకి చేరుతుందన్నారు .ప్రధానంగా కార్ల్ మార్క్స్ కాలనీ , జ్యోతిబసు నగర్ లలో డ్రైనేజీ సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వర్షం పడిందంటే వరద నీరు ఇళ్లలోకి చేరుతుందన్నారు . .చెత్తాచెదారంతో దుర్వాసన వచ్చి అనేక రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు .మార్క్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్లు వేశారు కానీ కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారన్నారు.పట్టణంలో కుక్కల కోతుల , బెడదల మూలంగా పట్టణవాసులు బయటికి రావాలంటేనే జంకుతున్నారని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ ,టౌన్ కమిటీ సభ్యులు కల్లెపెల్లి రాకేష్ , విద్యార్థి నాయకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు .

# రైతులకి తోడుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





రామగుండం నవంబర్ 4,( నిజం న్యూస్) పాలకుర్తి మండల కేంద్రంలోని,పాలకుర్తి గ్రామంలో,తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ హాజరయ్యారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. పంటల ఉత్పత్తి పెంపుతో పాటు, ప్రభుత్వం అందించే రైతు బంధు,రైతు భీమా,సమగ్ర నీటి సదుపాయాలు, విత్తనాలు మరియు ఎరువుల సబ్సిడీలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకి సూచించారు. గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో.. వారి పాత్రను ప్రశంసించారు. మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచు కోవాలని,తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు.రైతుల కృషి తెలంగాణ భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొంటూ,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,రైతు సంఘాల నాయకులు, స్థానిక రైతులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డ్ కిషన్ కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్

వేలేరు నవంబర్ 4(నిజం న్యూస్)వేలేరు హన్మకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన మురావత్ కిషన్ (హోమ్ గార్డ్) మరణించగా విషయం తెలుసుకున్న వేలేరు మండల మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మరిపేట గ్రామశాఖ అధ్యక్షుడు జరుపుల రమేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు జోడుముంతల సంపత్, లావుడ్యా లింగయ్య, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్ , యువజన కాంగ్రెస్ నాయకులు, అజయ్, ఆరిఫ్, శివ, ప్రశాంత్, మహేష్, సలీం మాలిక్, గ్రామ పెద్దలు కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొనడం జరిగింది



# ఆసుపత్రి పారిశుద్ధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే వేతనాల్లో కోతే





**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) నవంబర్ 4: భూపాలపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిని మంగళవారం ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్, సాధారణ వార్డులు, ఐసీయూ వార్డులు, రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ఓపి సేవలు, సహాయక కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల ప్రధాన వైద్యులతో సమావేశం నిర్వహించారు. సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు రోగులకు వేస్తున్న బెడ్‌షీట్లను మార్చాలని సూచించారు. రోగులకు అందించే ఆహారానికి స్పష్టమైన మెనూ ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సేవలపై రోగులు అభిప్రాయాలు చెప్పేందుకు ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వార్డుల్లో పర్యటించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకు వెళ్లి వైద్య సేవలపై స్పందనను అడిగి తెలుసుకున్నారు. రక్షణ చర్యల్లో బాగంగా ఫైర్ ఎస్టింగ్విషర్‌ల గడువు ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్, ఇప్పటి వరకు ధృవీకరణ ఎందుకు తీసుకోలేదని పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడం కోసం జిల్లా వైద్య శాఖ ఆధీనంలో ఖాళీగా ఉన్న భవనాన్ని వినియోగించాలని సూచించారు. ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోజుకు దాదాపు వెయ్యి మందికిపైగా వైద్యసేవలు అందుకుంటున్నారని పర్యవేక్షకులు డా.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రసూతి విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రతి నెల 160%-%180 ప్రసవాలు జరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. అందులో సాధారణ ప్రసవాలు, సిజేరియన్‌ల వివరాలు, ప్రమాదకర కేసులను ఎక్కడికి రిఫర్ చేస్తున్నారన్న అంశాలను కూడా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ ఉపయోగించటం లేదని గుర్తించి, లీకేజీల కారణంగా వినియోగం ఆగిపోయిందని వైద్యులు వివరిగా తెలియజేయగా, వెంటనే మరమ్మతులు చేసి సేవల్లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, రోగుల భద్రత, నాణ్యమైన వైద్యసేవలు నిర్దేశిత విధానంలో అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్ ఎం ఓ దివ్య అని విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా, దీపావళి సందర్భంగా ఆదిత్య సూపర్‌మార్ట్‌లో కూపన్ డ్రా






**- విజేతలకు బహుమతుల ప్రదానం**
**- నాణ్యతతో పాటు ఆకర్షణీయ ఆఫర్లు అందించే ఆదిత్య సూపర్‌మార్ట్**
**- కస్టమర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని ఆఫర్లు ప్రకటించిన యాజమాన్యం**

నర్సంపేట, నవంబర్ 4 (నిజం న్యూస్):దసరా, దీపావళి పండుగల సందర్భంగా వినియోగదారుల కోసం ఆదిత్య సూపర్‌మార్ట్ ప్రత్యేకంగా నిర్వహించిన "ఫెస్టివల్ కూపన్ డ్రా" కార్యక్రమం ఆదివారం నాడు రాత్రి వేళలో రంగరంగంగా జరిగింది. పండుగ సీజన్ ప్రారంభమైన దగ్గర నుండి సూపర్‌మార్ట్‌లో సరుకులు కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు కూపన్లు అందజేయగా, వేలాది మంది వినియోగదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.లక్కీ డ్రా ద్వారా అదృష్టశాలి విజేతలను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. బహుమతులుగా గృహ వినియోగ సామాగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు, కిచెన్ సెట్‌లు, గిఫ్ట్ హ్యాంపర్లు వంటి ఆకర్షణీయ బహుమతులు అందజేశారు.విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన ప్రొప్రైటర్లు నాగరాజు, రాజేశ్వర్, కృష్ణమూర్తి, కిషోర్, నటరాజ్ గార్లు మాట్లాడుతూ "మా ఆదిత్య సూపర్‌మార్ట్‌పై వినియోగదారులు చూపుతున్న విశ్వాసం మాకు ఎంతో ప్రేరణనిస్తోంది. పండుగల సందర్భంగా మాకు ఇచ్చిన ప్రోత్సాహం, ఆదరణకు మా వినియోగదారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. భవిష్యత్తులో మరిన్ని ఆఫర్లు, లక్కీ డ్రాలు, వినియోగదారులకు లాభదాయకమైన స్కీమ్స్‌తో ముందుకు రావాలని సంకల్పించాము" అని తెలిపారు.అదేవిధంగా వారు మాట్లాడుతూ "ప్రతి వినియోగదారుడు సంతృప్తిగా షాపింగ్ చేయడం మా ప్రధాన లక్ష్యం. ఆదిత్య సూపర్‌మార్ట్‌లో నాణ్యమైన సరుకులు, తక్కువ ధరలు, శ్రద్ధగల సిబ్బంది సేవలు వినియోగదారుల విశ్వాసానికి నిదర్శనం" అని పేర్కొన్నారు.కూపన్ డ్రాలో పాల్గొన్న వినియోగదారులు మాట్లాడుతూ "పండుగల సమయంలో ఇలాంటి ఆఫర్లు రావడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే మాకు మరింత ఉత్సాహం కలుగుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్‌మార్ట్ సిబ్బంది, స్థానిక వ్యాపారవేత్తలు, కస్టమర్లు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజేతలను అభినందించారు.సమావేశం విజయవంతంగా జరగడానికి కృషి చేసిన సిబ్బంది పాత్రను ప్రొప్రైటర్లు ప్రశంసించారు.కార్యక్రమం ముగింపులో విజేతలకు స్మారక చిహ్నాలు, బహుమతులు అందజేయగా, చివరగా గ్రూప్ ఫోటో తీసి కార్యక్రమాన్ని ముగించారు

# ప్రైవేట్ రంగంలోని ఉపాధి అవకాశాలను యువత వినియోగించుకోవాలి






**- జాబ్ మేళాకు విశేష స్పందన**

రామగుండం నవంబర్ 4, (నిజం న్యూస్)ప్రైవేట్ రంగంలో.. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మెడ్ ప్లస్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినట్లు,జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. వివిధ ప్రాంతాల అభ్యర్థులు ధృవ పత్రాలతో పాల్గొన్నారని,కంపెనీ ప్రతినిధులు ఎంపిక విధానం,ఉద్యోగం గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో.. సంబంధిత అధికారులు,మెడ్ ప్లస్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మూడు రోజుల వర్ష సూచన

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన అందించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది.

# ఇంటెలిజెన్స్ అధికారికి సన్మానం

జడ్చర్ల నవంబర్ 4, (నిజం చెపుతాం) జడ్చర్ల నియోజకవర్గం డిజిటల్ మీడియా అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్ అలీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ప్రజల కోసం పగలనకా రాత్రి అనక కుల మతాలకు అతీథంగా అందరికోసం ప్రతిక్షణం కష్టపడి ప్రజల సురక్షితం కోసం పనిచేసే పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులలో ఒక్కరు జడ్చర్ల పోలీస్ డిపార్ట్మెంట్ ఇంటెలిజెన్స్ ఎస్ బి ఆఫీసర్ అబ్దుల్ వహాబ్ 16 సంవత్సరాల పోలీస్ డిపార్ట్మెంట్ సర్వీస్ పూర్తి చేసుకున్నందున జడ్చర్ల నియోజకవర్గం డిజిటల్ మీడియా అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్ అలీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్



'శ్రీనివాస్ గౌడ్ ' మహేష్ 'ఎండి రుక్మొద్దీన్, స్వామి 'సయ్యద్ ఫరూక్ 'రమేష్ 'మహేష్' పత్రికా విలేఖరి తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంపీడీవో ని మర్యాదపూర్వకంగా.. కలసిన,అంతర్గాం కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామగుండం నవంబర్ 4, (నిజం న్యూస్) అంతర్గాం మండలం, అంతర్గా%శీ% మండల్ కు నూతనంగా నియమితులైన ఎంపీడీవో వి.సుమలతనీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో..



మ ర్యా ద పూ ర్వ కం గా కలిసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్-చైర్మన్ మద్దీ తిరుపతి, కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్,భూక్యా శారదా-శంకర్ నాయక్, జూల లింగయ్య,కొత్తపల్లి రాజు,మర్రి రాజ్ కుమార్,దాసరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను పర్యటించనున్న ట్రైనీ ఐఏఎస్‌లు

జయశంకర్ భూపాలపల్లి(నిజం న్యూస్)నవంబర్ 4: భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సంక్షేమ పథకాల అమలు పరిశీలనకు ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వస్తున్నందున శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ట్రైని అధికారుల పర్యటన సందర్భంగా మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, విద్య, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ట్రైనీ అధికారులు విద్యా, వైద్య, అంగన్వాడి కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు నిర్వహణ, నర్సరీలు, డంపింగ్ యార్డులు,మిషన్ భగీరథ వంటి పథకాల అమలుపై వివరాలు అందించాలని ఆదేశించారు. పలిమెల మండలం లెంకల గడ్డ, మహా ముత్తారం మండలం ములుగుపల్లిలో పంచాయతిలలో పర్యటన ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళిక లు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామాలలో బస చేయాల్సి ఉంటుందని ప్రాథమిక పాఠశాలలో బస, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు ముందస్తుగా మండలంలో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షణ



చేయాలని ఆదేశించారు. అధికారుల పర్యటనకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు చేయాలని తెలిపారు. రవాణా పర్యవేక్షణ కు లైజనింగ్ అధికారులను నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ (రబీ) సీజన్ 25- 26, ధాన్యం కొనుగోళ్లలో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

**- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**

మహబూబాబాద్, నవంబర్,04, జిల్లా ప్రతినిధి (నిజ%శీ% న్యూస్) ఖరీఫ్ (రబీ) సీజన్ 25- 26, ధాన్యం కొనుగోళ్లలో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు మంగళవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర రైతు వేదికలో జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ క్రిష్ణవేణి, పెద్దవంగర, తొర్రూరు తహసీల్దారులు, మహేందర్, శ్రీనివాస్ సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు నిర్వహణ తీసుకోవలసిన జాగ్రత్తలు పై సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ 25-26, సీజన్లో ధాన్యం సేకరణ కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ, రవాణా, కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్లు, జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేసే ధాన్యాన్ని రవాణా చేసే విషయంలో రైస్ మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, రైతులు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పగడ్బందీగా చర్యలు తీసుకుని ముందుకు సాగాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచనల ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు



సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, తదితర ఏజెన్సీల ద్వారా ఏర్పాటుచేసిన కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల అంశం రైతులకు పూర్తి అవగాహన కల్పించి రైతులను చైతన్యపరిచాలన్నారుఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యం రవాణా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ధాన్యాన్ని పరిరక్షించాలని సూచించారుఇప్పటికే ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద తీసుకుంటున్న చర్యల గురించి హాజరైన సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా రైతులతో ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలన్నారు ఈ సమావేశంలో స్థానిక రెవెన్యూ, సహకార, వ్యవసాయ, పౌరసరఫరాలు, రైస్ మిల్లర్లు కాంట్రాక్టర్స్, హమాలీలు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టీకాలతోనే గాలికుంట వ్యాధి నివారణ

రాజపేట,నవంబర్4(నిజంచెపుతాం) టీకాలతోనే గాలికుంట వ్యాధి నివారించవచ్చునుని, రాజపేట మండలం పశు వైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రాజపేటలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. చంద్రారెడ్డి మాట్లాడుతూ..పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు మరియు దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలని .గాలికుంటు వ్యాధి వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.ఆవుల్లో మరియు గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి,నోటిలో మరియు నాలుక మీద పుండ్లు ఏర్పడి చొంగ కారడం,మేత తినకపోవడం,జ్వరంతో బాధపడడం, కాలి గిట్టల మధ్య చెడిపోవటం,వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు చీము పట్టి కుళ్ళిపోవటము,చూడు గేదెలు,ఆవులు ఈడ్చుకుపోవడం,పనిచేసే ఎద్దులు, కోడెదూడలు పని చేసే సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందని వివరించారు. పాడి రైతులందరూ పప్పు జాతి పశుగ్రాసాలైన దశరథ గడ్డి, స్టైలో,జనుము,అలసంద, పిల్లిపెసారా సాగు చేసుకున్నట్లయితే మాంసకృతులు,ఖనిజ లవణాలు కాల్షియము,ఫోసఫొరస్ విటమినులు అధికముగా ఉండటం వలన రోగ నిరోధక శక్తి పెరిగి,దాణ ఖర్చు తగ్గి పాల ఉత్పత్తి పెరిగి రైతుకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరి డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పశు వైద్య సహాయకులు కాకల్లా ఉదయకుమార్,పశు వైద్య సిబ్బంది కల్నే రవి,కే. సిద్దులు,తిప్పర్తి శ్రీకాంత్, అజయకుమార్ మరియు పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.



# పని గంటల పెంపును వ్యతిరేకించండి

**- ఆమోదం తెలిపిన ప్రజాప్రతినిధులను నిలదీయండి**

**- పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా జీతాలు పెంచండి**

కాకినాడ, నవంబర్ 4 (నిజం ప్రతినిధి):ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ %డ% సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం ముఖ్యుల సమావేశం కాకినాడ జిజిహెచ్ లో మంగళవారం ఉదయం అధ్యక్షులు కే.వీ రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు . ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పని గంటల పెంపును ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేయుటకు జీవోలు సిద్ధం చేసిందని,పని గంటల పెంపును తక్షణమే వ్యతిరేకించాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని, అందులో భాగంగానే ఈ పని గంటల పెంపుదల అని, కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయాలని, కార్మికుల శ్రమను బడా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ వ్యక్తులకు ధారాధత్వం చేసే విధంగా వారి శ్రమను దోచి పెట్టే విధంగా పని గంటల విధానాన్ని పెంచుతుందని, సై అంటే తందానతానా అనే చందంగా కేంద్ర ప్రభుత్వం పని గంటల పెంపును ప్రవేశపడితే ఏ రాష్ట్రంలోని అమలు కాలేకున్న ఆంధ్ర రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి




ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తూ పని గంటల పెంపును అమలు చేయడానికి జీవోలు సిద్ధం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని దినాలు అమలుకు అనేక పోరాటాల ప్రాణ త్యాగాల ఫలితం అని, భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా 8 గంటల పని దినాన్ని రద్దు చేసేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, పని గంటల పెంపు విధానాన్ని సంఘటిత, అసంఘటిత, పరిశ్రమల్లో, షాపులలో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులు అందరూ పని గంటల పెంపును వ్యతిరేకించాలని, పనిగంటల పెంపును ఆమోదం తెలిపిన ప్రజా ప్రతినిధులను నిలదీయండి అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ అనిల్ కుమార్, రాజేంద్ర రావు, అప్పారావు, దేగల మధు, ఆవాల లోకుమారి, కాటూరి రాజు, వెంకటేష్, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి:మాజీ ఎం.ఎల్.ఏ:సత్తి





నిజం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా ):మొంతా తుఫానులో దెబ్బతిన్న రైతులు అందరికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదు కోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.తుపానుకు దెబ్బతిన్న పంటలు పరిశీలనఆయన చేశారమంగళవారం ఆయన రామవరం, కుతుకులూరు, పెడపర్తి గ్రామాలలో పర్యటన చేసి స్థానిక రైతుల నుండి వివరాలు తెలుసుకొన్నారు.మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులందరికీ ఆలస్యం చేయకుండా నష్ట పరిహారం అందించాలని కూటమి ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన సోమవారం రామవరం,పెడపర్తి, కుతుకులూరు గ్రామాల్లో తుపాను కారణంగా పాడైపోయిన పంట పొలాలను పరిశీలించారు. కుతుకులూరులో దాదాపు 80 ఏళ్ల వయసున్న ద్వారంపూడి వెంకటరెడ్డి తన పంటను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని చూసి చలించిపోయారు. ప్రభుత్వం ఇక మీనమేషాలు లెక్కపెట్టకుండా రైతులకు తక్షణం పరిహారం అందచేయాలని డిమాండ్ చేశారు. పెడపర్తిలోనూ నేలవాలిన పొలాలను ఆయన పరిశీలించారు. వ్యవసాయంపై మక్కువతో గ్రామంలో 8 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి వేశానని, తుఫాను వచ్చి తను సొంతం ముంచేసిందని కౌలు రైతు లంక మోహన్ ఆవేదన మాజీ శాసన సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దగ్గరవ్యక్తం చేశారు. ఈదురు గాలులకు నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించడానికి సోమవారం రామవరం వచ్చిన మాజీ ఎమ్మెల్యే. డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఎదుట రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.స్థోమత లేకపోయినా అప్పులు చేసి సుమారు రూ.4 లక్షలు పెట్టుబడి పెట్టానని, తీరా పంట చేతికి వచ్చే సమయానికి ఈదురుగాలులు వీచి 8 ఎకరాలు నేలవాలిపోయి తీవ్రంగా నష్టపోయానని తెలిపారు. పడిపోయిన పంటను ఒడ్డుకు చేర్చాలంటే మరో రూ.రెండు లక్షలు అవసరం అవుతాయన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఎకరానికి కనీసం రూ.40 వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. స్పందించిన డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతులకు సముచితమైన పరిహారం అందేలా తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నవరంలో సత్యనారాయణ స్వామి గిరి ప్రధక్షనకు సీసీ కెమెరాలతో క్షుణ్ణంగా ఏర్పాట్లు పూర్తి

**- కాకినాడ జిల్లా ఎస్పి బిందు మాధవ్**

నిజం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సోమవారం సాయంత్రం అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థాన పరిసరాల్లో.. 05.11.2025 తేదీన జరగబోయే కార్తీక పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదర్శనకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను సోమవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్బంగా భక్తుల రాకపోకలు, వాహనాల నిలిపివేత సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తులు శాంతియుతంగా, క్రమపద్ధతిగా గిరి ప్రదర్శనలో పాల్గొనాలని, పోలీసు శాఖ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు పోలీసు సిబ్బంది సహాయం పొందాలని సూచించారు. తగు సూచనలతో - ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. భక్తుల భద్రత దృష్ట్యా అన్నవరం పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు.గిరి ప్రదర్శన రోజున భారీ వాహనాలకు ప్రవేశం నిరోధించాలని,భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించాలని,భక్తుల రాకపోక మార్గాలు స్పష్టంగా గుర్తించబడేలా సైన్ బోర్డులు ఏర్పాటు



చేయాలని, ప్రసార వ్యవస్థ (పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ద్వారా భక్తులకు మార్గదర్శక సమాచారం అందించాలని,సేవా దళాలు మరియు వాలంటీర్లు ద్వారా భక్తులకు సహకారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని,తాగునీరు, వైద్య సదుపాయాలు మరియు అత్యవసర సేవలు సమృద్ధిగా ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని,ఫైర్ సర్వీస్, అంబులెన్స్ మరియు రక్షణ బృందాలు తగిన సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని సూచించారుఈ సమావేశంలో కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి కె.వి. సత్యనారాయణ, పెద్దాపురం డి.ఎస్.పి హరిరాజు, ప్రత్తిపాడు సి.ఐ బి. సూర్య అప్పారావు, అన్నవరం ఎస్. ఐ,అన్నవరం ఈవో వీర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాల పన్ను వసూలుకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం

**- డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు.**

కాకినాడ, నవంబర్ 4 (నిజం ప్రతినిధి)నగరంలోని ఖాళీ స్థలాలపై పన్ను వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించినట్లు కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కె .శ్రీనివాసరావు తెలిపారు.మంగళవారం ఆయన గైగులపాడు, కర్ణం గారి సెంటర్ పరిసర ప్రాంతాలను పర్యటించి, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సాగిలి ఆదేశాల మేరకు "కాకినాడలో పన్నులు చెల్లించని ఖాళీ స్థలాలను ఇప్పటికే గుర్తించాము. ఆయా యజమానులు నవంబర్ 25లోపు పన్నులు తప్పనిసరిగా చెల్లించాలి. ఆ గడువు నాటికి చెల్లించకపోతే, సంబంధిత స్థలాలను ప్రభుత్వానికి 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకుంటాం," అని హెచ్చరించారు.ప్రతి మంగళవారం, గురువారం నగరంలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి పన్నులు వసూలు చేసే చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.అలాగే ఖాళీ స్థలాల పక్కన నివసిస్తున్న ప్రజలు నగరపాలక సంస్థకు సహకరించాలని, తమ పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల యజమానుల వివరాలను తెలియజేయాలని డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాసరావు కోరారుఈ పర్యటనలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్ పాల్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు చంద్రబాబు..

**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**- 33 మంది లబ్ధిదారులకి చెక్కులు అందించిన నాయకులు**



కాకినాడ జిల్లా,కాకినాడ రూరల్, నవంబర్ 4 (నిజం ప్రతినిధి):చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అభివృద్ధి, సంక్షేమం అనే రెండుచక్రాలపై రాష్ట్రాన్ని నడిపించే నాయకుడని..ప్రజల సమస్యలను వినిపించుకుని, పరిష్కారం చూపే దిశగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు అనేక కుటుంబాలకు ఉపశమనంగా నిలుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి అన్నారు.ప్రమాదవశాత్తు గాయపడి ప్రస్తుతం బెడ్ రెస్ట్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి.. లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చెక్కులను వారి గ్రామాల్లోనే వారి ఇండ్లకు వెళ్ళి అందజేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ప్రజల కష్టాలు, అవసరాలు గుర్తించి సకాలంలో సహాయం అందించే నాయకత్వం అంటేనే చంద్రబాబు అని మరోసారి రుజువైంది. ఆయన ఆలోచనలతో స్ఫూర్తి పొంది ప్రజా సేవలో అచంచలంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజక వర్గ పరిధిలో 33 మందికి సుమారు రూ.20 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాయకుల చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న పలువురు లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ..."మా కష్టాన్ని గుర్తించి సాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి,గాయపడినప్పటికీ ప్రజల పట్ల ప్రేమను చూపిస్తూ, ప్రజా క్షేమం కోరుతూ సేవా కార్యక్రమాలు ఆపని అనంత లక్ష్మి సేవా మనసును లబ్ధిదారులు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

**- జిల్లా ఉపాధి అధికారి టి.రజిత**



మహబూబాబాద్,నవంబర్.04,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ , మహబూబాబాద్ లో ఖాళీగా ఉన్న డెవలప్మెంట్ మేనేజర్, టీం లీడర్, లైఫ్ మిత్ర పోస్టుల భర్తీకి అర్హత కల్గిన స్త్రీ/పురుష అభ్యర్దులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 06.11. 2025 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ నియామకాలు పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ విధానంలో ఉండునని, హౌస్ వైఫ్స్, రిటైర్డ్ ఎంప్లాయీస్, నిరుద్యోగులు మరియు ఫ్రెషర్స్ ఎవరైనా ఈ జాబ్ మేళా కు హాజరవవచ్చునని, అభ్యర్థులు 25 నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగి ఎస్.ఎస్.సి ఇంటర్ ఆ పైన చదువులు కలిగిన వారు మహబూబాబాద్ జిల్లా పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పించబడునని తెలిపారు అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్దులు తేది: 06.11 .2025 న ఉదయం 10.30 గం. ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు కురవి రోడ్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్) లోని రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ 25, జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు మరిన్ని వివరాలకు మదార్ గారు, ఫోన్ నెం. 9866575716 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

# మోహన్ డిగ్రీ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినీలు మెడికల్ క్యాంపు నిర్వహించారు




కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, నవంబర్ 4 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ వాకలపూడి గ్రామంలో మోహన్ కాలేజీ డిగ్రీ కాలేజీ న్ ఎస్ ఎస్ విద్యార్థి విభాగం మెడికల్ క్యాంపు నిర్వహించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి వైద్య ఆరోగ్య సూత్రాలు నిర్వహించారు. మోహన్ డిగ్రీ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి విభాగం వాకలపూడి, రాయుడుపాలెం పరిధిలో మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామస్తులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందించి ప్రజలకు షుగర్, బిపి పైన అవగాహన కల్పించి సుమారు వందమందికి పైగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోహన్ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ వి. రాంబాబు మరియు ఎన్ ఎస్ ఎస్ పిఒ. కె.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ హెూంగార్డ్ కిషన్ పార్థివా దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే డా. రాజయ్య



వేలేరు నవంబర్ 4(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామంలో మాజి గ్రామ శాఖ అధ్యక్షులు మురవత్ సుధాకర్ అన్నయ్య మురవత్ కిషన్ (హెూమ్ గార్డ్ ) మరణించగా తెలంగాణ రాష్ట్ర తోలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కమ్మరిపేట గ్రామానికి వెళ్లి మరణించిన కిషన్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపి,అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులుఇట్టబోయిన భూపతి రాజు, అంగోత్ సంపత్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు యువత అధ్యక్షుడు వెలమర్తి సుధాకర్ పుట్టినరోజు కార్యక్రమం



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట)నవంబర్ 4..నిజం చెపుతాం న్యూస్..రంగంపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు,దొడ్డిగుంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వెలమర్తి సుధాకర్ పుట్టినరోజు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నియోజవర్గానికి సంబంధించిన పలువురు కూటమి నాయకులు,కార్యకర్తలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా సుధాకర్ మాట్లాడుతూ... తన పుట్టినరోజు సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.సన్నిహితులు, శ్రేయోభిలాషులు మధ్యలో తాను పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చోడాబత్తుల ధనరామ్ , చోడాబత్తుల శ్రీను,రామకృష్ణ, గంగాధర్, చక్రవర్తి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిన సరితమ్మ







**-కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 04 (నిజం చెపుతాం)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంత్రివర్యులు అజారుద్దీన్ తో కలిసి ప్రచారం చేసిన సరితమ్మ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో సందర్భంగా వెంగళరావు నగర్, మధుర నగర్ లో మంగళవారం డోర్ టూ డోర్ ప్రచారంలో భాగంగా ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రజలకు వివరిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్,ఎమ్మెల్యే కేఆర్,నాగరాజు, జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, సుహాసిని రెడ్డి మెదక్ గ్రంథాలయ చైర్మన్, విజయలక్ష్మి, సావిత్రి రెడ్డి, రాయల నాగేశ్వరరావునవీన్ యాదవ్ విద్యావంతుడు స్థానికుడు నిత్యం ప్రజల్లో ఉండే మనిషి జూబ్లీహిల్స్ అభివృద్ధికి పని చేస్తారని నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు..దీంతో జూబ్లీహిల్స్ మహిళలను,వృద్దులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు.

# సీసీ కెమెరాల అందజేసిన కోరమాండల్ సంస్థ






కాకినాడ, నవంబర్ 4 (నిజం ప్రతినిధి): జిల్లాలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేసేందుకు వీలుగా కోరమాండల్ ఎరువుల కర్మాగారం ప్రతినిధులు పోలీస్ కార్యాలయ%శీ%లో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కు సీసీ కెమెరాలను,హెల్మెట్లు అందజేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పోలీస్ వ్యవస్థలో భద్రతా పర్యవేక్షణను బలోపేతం చేయడం,ఆధునిక సాంకేతికత ఆధారంగా స్ట్రాటజిక్ రెస్పాన్స్ సెంటర్ (కమాండ్ కంట్రోల్) పనితీరును మరింత అభివృద్ధి చేయడం,పబ్లిక్ సేఫ్టీ, నిఘా, ట్రాఫిక్ మానిటరింగ్, నేరాల నివారణలో సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తరించడంలో భాగంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ తరఫున రూ. 10 లక్షల విలువైన 96 సీసీ కెమెరాలు జిల్లా పోలీస్ శాఖకు అందజేయడం సంతోషదాయకమన్నారు.అదనంగా 94 హెల్మెట్లను కూడా పోలీస్ సిబ్బందికి అందజేశారు.ఈ సాంకేతిక పరికరాలు కాకినాడ జిల్లా పరిధిలో ముఖ్యమైన ప్రాంతాలలో ఇన్‌స్టాల్ చేయబడతాయని తెలిపారు.కార్యక్రమంలో మనీష్ దేవరాజ్ పాటిల్, ఐపీఎస్ %-% కాకినాడ ఎస్డిపిఒ కె.వి. సత్యనారాయణ %-% డిఎస్పి, స్పెషల్ బ్రాంచ్,బి. పెద్దిరాజు %-% ఇన్స్పెక్టర్, సర్పవరం పోలీస్ స్టేషన్డి. దుర్గా శేఖర్ రెడ్డి %-% ఇన్స్పెక్టర్, ఐటీ కోర్, కె. సన్యాసిరావ్ %-% ఇన్స్పెక్టర్, పి సి ఆర్ (ఎస్ ఆర్ సి), కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నుండికె. జగన్నాథన్ %-% సీనియర్ ఏవిపి %ఒ% యూనిట్ హెడ్, పురుషోత్తం పద్మనాభం %-% సీనియర్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్.), జీవీ సాయి కృష్ణ %-% చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్,కె. వంశీకృష్ణ %-% అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్) ఎస్. లక్ష్మీనారాయణ %-% డిప్యూటీ సీనియర్ మేనేజర్, వి. శ్రీను %-% డిప్యూటీ సీనియర్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ వసతి గృహ నిర్మాణాలకు రూ.13.15 కోట్లు మంజూరు

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

HIGHER EDUCATION (TE) DEPARTMENT

G.O.Rt.No. 169 Dated: 31-10-2025

ORDER:

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SECRETARY TO GOVERNMENT

SECTION OFFICER

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 04 (నిజం చెపుతాం)పాలిటెక్నిక్ వసతి గృహ నిర్మాణాలకు (హైయ్యర్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ నుంచి)రూ .13.15 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్.జీవో 169 జారీ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. విద్యాపర్తిగా పేరున్న వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల కు సంబంధించి బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణాలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ . రూ 13.15 కోట్లు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన రేవంత్ సర్కార్ ఇప్పటికే విద్యార్థులకు కాస్మెటిక్స్ చార్జీలు పెంచి ఇవ్వడంతో పాటు, ప్రతి విద్యాలయానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ వస్తుంది.ఈ క్రమంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో గల వసతి గృహానికి సంబంధించి బాలుర బాలికల నూతన వసతి గృహాల నిర్మాణాలకు నేడు నిధులు మంజూరు చేసిందన్నారు.ఈ నిధుల మంజూరు కి సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ కి,జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి,వాకిటి శ్రీహరి కి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అడ్వకేట్ సంక్షేమం కోసం కృషి చేస్తున్న శ్రీనివాసరావుకు ఐలు మద్దతు

ఆలేరు, నవంబర్ 4 (నిజం చెపుతాం) ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) బలపరిచిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి మందడపు శ్రీనివాసరావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆలేరు బార్ అసోసియేషన్ హాల్లో, బార్ అసోసియేషన్అధ్యక్షుడు వనం రాజు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అభ్యర్థి మందడపు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను.న్యాయవాద రక్షణ చట్టం అమలు, అడ్వకేట్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని ₹15 లక్షలకు పెంపు వంటి పలు కీలక అంశాలపై నిరంతర పోరాటం చేస్తున్నాను అని తెలిపారు.అడ్వకేట్ సంక్షేమం కోసం తాను అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్,జిల్లా కార్యదర్శి సీసీ శ్రీనివాస్,తుంగ హరికృష్ణ,పారునంది రవికుమార్,రావుల రవీందర్ రెడ్డి,సామల రమేష్,మహేష్, హనుమంతు,తోటకూరి రాజు,జి.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ అరెస్ట్' స్కాంలపై ఎన్పీసీఐ హెచ్చరిక

దేశవ్యాప్తంగా కొత్త తరహా సైబర్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ-%చీూజ×%) మంగళవారం కీలక సూచనలు జారీ చేసింది. సైబర్ నేరగాళ్లు పోలీసు, సీబీఐ, కస్టమ్స్, ఆదాయ పన్ను శాఖ అధికారులమంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు దోచుకుంటున్నారని హెచ్చరించింది.ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసంలో నేరగాళ్లు మొదట సాధారణ ఫోన్ కాల్ చేసి, ఆ తర్వాత బాధితులను నమ్మించడానికి వీడియో కాల్స్‌కు మారతారు. తాము ప్రభుత్వ అధికారులమని చెప్పి, బాధితులపై లేదా వారి కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్, డ్రగ్స్ రవాణా లేదా పన్ను ఎగవేత వంటి తీవ్రమైన

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పెట్టిన అక్రమ కేసులను రేవంత్ రెడ్డి ఎత్తివేయాలి

**- పెరుగు కుమార్ విజ్ఞప్తి**

మహబూబాబాద్, నవంబర్,04, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులను నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో హిస్టారీతిన రోడ్ల మీదికి వచ్చి ప్రజల కోసం ఉద్యమం చేసిన వామపక్ష నేతలపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు పెట్టారని మానుకోట జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా జిల్లా కేంద్రంలో వామపక్ష నేతలపై అక్రమంగా కేసులు పెట్టించారని తెలిపారు ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి అక్రమంగా కేసీఆర్ పెట్టిన అక్రమ కేసులన్నీటిని ఎత్తివేసే విధంగా




చొరవ చూపాలని తెలిపారు కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు సామ పాపయ్య పోచారం కృష్ణ కోర్టుకు హాజరైనారు.

# 3 రోజుల పాటు సిసిఐ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- పత్తి కొనుగోలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

రామగుండం నవంబర్ 4, (నిజం న్యూస్)రాబోయే 3 రోజుల పాటు, జిల్లాలోని మార్కెట్ యార్డులు,సీసీ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర పత్తి జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిన్నింగ్ మిల్స్,సిసిఐ,ప్రైవేటు కొనుగోలు నిలిపి వేస్తున్నామని అసోసియేషన్ వారు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు.సీసీఐ విధించిన నిబంధనలో ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 విధానం,పక్క జిల్లాల రైతులను అనుమతి అనుమతించడం,పత్తి రైతు ఎకరానికి 7 క్వింటాలు అమ్ముకునే వీలు కల్పించడం విషయంలో సీసీఐ వారు కఠినంగా ఉన్నందున వెంటనే ఈ విషయంలో వెసులుబాటు కల్పించేంత వరకు



పత్తి కొనుగోలు నిలిపేస్తున్నామని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ అంశాలను రైతులు గమనించి రాబోయే మూడు రోజుల వరకు పత్తిని మార్కెట్ యార్డ్, తీసుకు రాకూడదని,తదుపరి కొనుగోలు తేదీలను మరల ప్రకటించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో..జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి కాటన్ మార్కెట్ కమిటీ కార్యదర్శులు,పోలీస్ శాఖ రవాణా శాఖ ఫైర్ శాఖ అగ్నిమాపక శాఖ సీసీఐ అధికారులు మరియు జిన్నింగ్ మిల్లు ఓనర్లు పాల్గొన్నారు.

# టై,బెల్ట్‌లు అంద జేసిన దాతలు..

**- దాతల సహకారంతో విద్యార్థులకు పంపిణీ.**

గార్ల, నవంబర్ 4, నిజం న్యూస్: – విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాల ను అధిరోహించి, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని టైం బెల్టు, లు పంపిణీ చేసిన దాత మాచర్ల(రెబ్బ) కళ్యాణి అన్నారు. స్థానిక మండల కేంద్రమైన గార్ల బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సుమారుగా నూట ఇరవై మంది విద్యార్థిని, విద్యార్థులకు నవంబర్ 4, న ఇల్లందు కు చెందిన ఎన్.ఆర్. ఐ రెబ్బా శ్రీనివాస్, సహకారంతో ఉపాధ్యాయులతో కలిసి సుమారుగా, పది వేల రూపాయల విలువ గల టై,బెల్ట్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవులపల్లి సత్యనారాయణ, గ్రామ పెద్దలు వై.అప్పయ్య, ఉపాధ్యాయులు మాచర్ల సుందర్ కుమార్, ఎం



వెంకటేశ్వరరావు, టి,మంజుల,ఎం, సురేందర్ రెడ్డి, పి. వెంకట్ రెడ్డి,పి, నరసింహ స్వామిఎండి అబ్దుల్ ఖాదిర్, ఎం మంగయ్య, ఎం రజని,ఈ లావణ్య, వి, అశ్విని, ఎం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంత వాహనదారులు జాగ్రత్త


జడ్చర్ల నవంబర్ 4 (నిజం చెప్పుతాం) నిత్యం రద్దీగా ఉండే నేతాజీ చౌరస్తా ప్రాంతంలో రోడ్డుమీద పెద్ద గుంత ఏర్పడి వర్షం పడినప్పుడు ఆ గుంతలో వర్షం నీరు చేరి గుంత ఎవరికి కనబడకుండా ఉండేసరికి యాక్సిడెంట్లు అయ్యే అవకాశం చాలా ఎక్కువ ఉన్నాయి అని జనసేన పార్టీ కార్యకర్త అమరవాది ప్రభు తెలియజేశారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే ఆ గుంతను సరిచేసి భవిష్యత్తులో ఎవరికి ఇబ్బంది కాకుండా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను



# యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

**- ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్**

తొర్రూరు నవంబర్ 04(నిజం చెప్పుతాం)యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ తెలిపారు. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభ సమావేశం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అధ్యక్షతన నిర్వహించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, సుజాత లతో కలిసి జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడారు.యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, నేటి యువతే దేశ భవిష్యత్తు అన్నారు. శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని కోరారు.ప్రిన్సిపాల్ బి. రాములు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతోనే పరిపూర్ణ పౌరులుగా మారతారని తెలిపారు.యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని,శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే వారు సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలరని తెలిపారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఒక మార్పుకు దారి చూపే దీపం కావాలని అన్నారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,సామాజిక చైతన్యం, శాస్త్రీయ దృక్పథం అలవడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ జి. మోహన్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం జి.తనూజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంజుల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతి కుమార్, ఉపాధ్యాయులు యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.




# మోసం చేసే విధానం ఇదే...!

ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసంలో నేరగాళ్లు మొదట సాధారణ ఫోన్ కాల్ చేసి, ఆ తర్వాత బాధితులను నమ్మించడానికి వీడియో కాల్స్‌కు మారతారు. తాము ప్రభుత్వ అధికారులమని చెప్పి, బాధితులపై లేదా వారి కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్, డ్రగ్స్ రవాణా లేదా పన్ను ఎగవేత వంటి తీవ్రమైన కేసులు నమోదయ్యాయని బెదిరిస్తారు.

# సోషల్ మాస్టర్ ఐలయ్యకు ఘనంగా వీడ్కోలు

**- తొర్రూర్ హైస్కూల్లో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం**

తొర్రూరు నవంబర్ 04(నిజం చెప్పుతాం)తొర్రూరు మండలంలోని తొర్రూర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ బోధిస్తున్న బత్తుల ఐలయ్య ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం పాఠశాల ఆవరణంలో హెచ్ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మాస్టర్ ఐలయ్య మనెమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. సోషల్ ఉపాధ్యాయుడు ఐలయ్య తన సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. సోషల్ మాస్టర్ ఐలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఐలయ్య మనెమ్మ దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. నెల్లికుదురు



మండలం రామన్నగూడెం గ్రామంలో చేసిన సేవలను గుర్తుపెట్టుకుని పూర్వ విద్యార్థులు గుండా నాగరాజు, సొల్లేటి సంతోష్ రెడ్డి, ఆకుతోట రాజేందర్, ఆకుతోట సంతోష్ ఏసీ ని బహూకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి, వేణు మాధవరెడ్డి, శీను బాబు, రవి, మద్ది లింగమూర్తి, పూర్వ విద్యార్థులు చీకటి వీరన్న గౌడ్, బండి వెంకన్న, గాండ్ల వీరన్న, పెరుమాండ్ల కృష్ణ, గాజుల రవి, పంజాల నరసయ్య, మంజుల, మమత, రజిని, కల్పన, కొమురమ్మ, , ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డిండి యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎన్ఎంఎంయస్ బుక్స్ అందజేత

డిండి నవంబర్ 04, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలో నేడు తెలంగాణా స్టేట్ ఆదర్శ స్కూల్లో 22 మంది విద్యార్థిని విద్యార్థులకు యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో ఎన్ ఎం ఎం ఎస్ మెటీరియల్ ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిండి తాసిల్దార్ శ్రీ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రశంసిస్తూ విద్యార్థులు వినియోగించుకుని మన మండలానికి మన గ్రామానికి తల్లిదండ్రులకు మెరిట్ టెస్టులో ఉత్తీర్ణులు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏటి రాధిక కృష్ణ. రిటైర్డ్ ఎంపీడీవో తాడిశెట్టి సుదర్శన్. యూత్ ఫర్ సేవా సభ్యులు కదారి




శ్రీశైలం గాయల రాఘవేందర్. మరియు జెడ్పిహెచ్ఎస్ మోడల్ స్కూల్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పల్లగట్టు తండాలో కంటి అద్దాల పంపిణీ

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు కిషన్ నాయక్**

సంస్థాన్ నారాయణపురం,నవంబర్04,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐ క్యాంప్ లో కంటి సమస్యలు ఉన్నవారికి కంటి అద్దాలను పల్లగట్టు తండా ప్రజలకు పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు కిషన్ నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఐ క్యాంపు ల ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు కంటి చూపు సమస్యలు తొలగుతున్నాయని,కంటిచూపు సమస్యలు ఉన్నవారికి ఆపరేషన్లు, కంటి అద్దాలను అందిస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి నియోజకవర్గం ప్రజల నుండి కృతజ్ఞతలు తెలియజేశారు కిషన్ నాయక్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిచ్చు,జాను,సూర్య,శ్రీను,రవి,బాల,చిన్న,తవర్య,భీమా,అమల,గ్రామస్తులు తదితరులు,పాల్గొన్నారు.

# కొలనుపాక ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ హనుమంత రావు


ఆలేరు నవంబర్ 4 (నిజం చెపుతాం): ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఉన్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇట్టి విషయమై రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న విధానాన్ని,సదుపాయాలను వివరంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అకాల వర్షాలు ఎప్పుడెప్పుడు పడతాయో చెప్పలేము.అందువల్ల రైతులు మరియు కేంద్ర నిర్వాహకులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.ధాన్యపు కుప్పలను వర్షం తడవకుండా టార్పాలిన్ షీట్లతో సురక్షితంగా కప్పి ఉంచాలి.తడిసిన ధాన్యం రైతులకు నష్టం కలిగించే అవకాశం ఉందని సూచించారు.కేంద్రంలో ఉన్న సిబ్బందిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు రైతులు తెచ్చే ధాన్యం తేమశాతం తప్పనిసరిగా పరీక్షించాలి.తేమశాతం అనుకూలంగా ఉన్నప్పుడే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.ప్రతి కాంటా వేయబడిన ధాన్యాన్ని సరిగ్గా నమోదు చేసి,టాబ్ ఎంట్రీలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.తనిఖీ సమయంలో కలెక్టర్ కొనుగోలు ప్రక్రియపై పలు ప్రశ్నలు అడిగారు.ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయబడిందో,ఎంత మంది రైతులు ధాన్యం విక్రయించారో,ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం చెల్లింపులు సకాలంలో జరుగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగ రైతులు కేంద్రానికి వచ్చి విశ్రాంతి



తీసుకునేందుకు తగిన నీడ,నీటి సదుపాయాలు,కూర్చునే ప్రదేశం,మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఉండాలని సూచించారు.ఈ కేంద్రంలో రైతులు, వచ్చే సీజన్ వరకు సౌకర్యంగా ఉండేందుకు తహసీల్దార్ అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో అధికారులు,సిబ్బంది అప్రమత్తమయ్యారు.రైతులు కలెక్టర్ సూచనలను స్వాగతిస్తూ వర్షాల సమయంలో ధాన్యం కాపాడుకునేందుకు కలెక్టర్ సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి అని అభిప్రాయపడ్డారు.ఈ తనిఖీలో స్థానిక తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లైస్ సిబ్బంది,ఐకేపీ మహిళా సంఘ ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# డిండి మండల దళిత బిడ్డకు డాక్టరేట్

డిండి నవంబర్ 4, నిజంచెపుతాం:డిండి మండలము తవక్లాపూర్ గ్రామానికి చెందిన భయ్యా నేహా భవానీ..మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీ నుండి శ్రీమతి సరోజినీ రాములమ్మ ఫార్మసి కాలేజ్ నుండి (ఆరు సంవత్సరాలనుండి) 2019 నుండి 2025 వరకు డాక్టర్ ఆఫ్ ఫార్మసీ విద్యను అభ్యసించి ద్విగ్విజయంగా పూర్తిచేసి నేడు 24 గ్రాడ్యుయేషన్ జర్మోని సందర్భంగా చీఫ్ గెస్టు శ్రీమతి జానకి ఐపిఎస్, గెస్ట్ అఫ్ ఆనర్ ఏ. వెంకటేశం సూపరిండెంట్ ఆఫ్ డిస్ట్రిక్ట్ జైల్,మీ. శ్రీనివాలు ఐపీస్ (రిటైర్డ్),ఆధ్వర్యములో డాక్టరేట్ కాన్వకేషన్ సర్టిఫికెట్ పొందిన భయ్యా నేహా భవానీ.... ఈ సమావేశం సరోజినీ రాములమ్మ ఫార్మసి కాలేజ్ సెమినార్ హాలులో డాక్టర్ పి బాలరాజు అధ్యక్షతన



నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ మ%శీ%గిలార్ గారు కళాశాల అధ్యాపకులు,అధ్యాపకురాలు,సహచర ఫార్మసీ విద్యార్థిని, విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్



**- నిర్వహణ ఏర్పాట్లు, సమన్వయం చేసుకోవాలి**
**- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష**

రామన్నపేట నవంబర్ 4 (నిజం చెపుతాం)ఈ నెల 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును పరామర్శించిన: బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్



ాజ ేఎట, నవంబంర్ 4(నిజంచెపుతాం) మాజీ మంత్రితన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించిన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మంగళవారం హైదరాబాదులో హరీష్ రావుని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ రావు మరణంతో తన్నీరు కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయన్నారు. హరీష్ రావును పరామర్శించిన వారిలో బీఆర్ఎస్వి జిల్లా నాయకులు మోత్కుపల్లి నవీన్ కుమార్,బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి జానకి రాములు,బీఆర్ఎస్ నాయకులు తాడూరి రవి, భూపతి బాలకిషన్ లు తదితరులు ఉన్నారు.

# ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




సంస్థాన్ నారాయణపురం,చిల్లాపురం, నంబర్04,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చేటువంటి భక్తుల ఆరోగ్య సంరక్షణ కొరకు ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తుల కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకుగాను ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కి భక్తులు, గ్రామస్తులు,కృతజ్ఞతలను తెలియజేశారు.

# గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- బానోతు కిషన్ నాయక్**



సంస్థాన్ నారాయణపురం,పల్లగట్టు తండా,నవంబర్04,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పల్లగట్టు తండా లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మల్కచెరువు నిండి అలుగు పారుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు కిషన్ నాయక్, గ్రామస్తులు,కలిసి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. తదనంతరం చెరువు కట్ట పైన ఉన్న మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ వర్షాలకు చెరువు నిండడం వలన,కరువు కాటకాలు పోయి పంటలు సమృద్ధిగా పండుతాయని గ్రామస్తులు,రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐబి,ఏఈ,గ్రామ సెక్రెటరీ,బిచ్చు,జాను,సూర్య,శ్రీను,రవి,బాల,చిన్న,తవర్య,భీమా,అమల,గ్రామస్తులు తదితరులు,పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజులు విడుదల చేయకపోతే, రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలను, మంత్రులను అడుగడుగునా అడ్డుకుంటాం...?







**- ఫీజులు అడిగినందుకు విద్యా సంస్థలను విజిలెన్స్ దాడులతో బెదిరించడం సిగ్గుచేటు...?**
**- రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలి.?**
**- 1.4 మిలియన్ల పేద విద్యార్థుల కేకలు ప్రభుత్వానికి చేరలేదా.?**
**- సర్టిఫికెట్లు జారీ చేయడానికి ప్రభుత్వం ఫీజులకు హామీ ఇవ్వాలి.?**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి చింతల శివ,లావుడియ రాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 04(నిజం చెపుతాం)పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, స్కాలర్షిప్ విడుదల చేయకపోతే ఎమ్మెల్యేలను మంత్రులను అడుగడుగున అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు అన్నారు... రోజున ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరిలోని భువనగిరిలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులతోటి ముట్టడి నిర్వహించడం జరిగింది, భువనగిరి ఎమ్మెల్యే కార్యాలయంలో లేకపోవడం వల్ల క్యాంప్ కార్యాలయం గేటుకు వినతి పత్రం సమర్పించడం జరిగింది,గేటుకు సమర్పించి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ...తెలంగాణలో మార్పు నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. 23 నెలలుగా విద్యార్థులు,తల్లిదండ్రులు,యాజమాన్యాలు ఫీజు బకాయిలు,స్కాలర్షిప్ల కోసం నిరసనలు చేస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు,ఫీజు రీయింబర్స్మెంట్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెండింగ్ ఫీజుల కోసం నిరసన తెలపాల్సిన పరిస్థితిని సృష్టించిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని,కానీ వారు చెల్లించలేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా చెల్లించాల్సిన 4600 కోట్ల బకాయిలను విడుదల చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు మూతపడిన సమయంలో ప్రభుత్వం చర్చలు జరిపి1200 కోట్లు అందిస్తామని ప్రకటించిందని,కానీ దసరాకు 300 కోట్లు,దీపావళికి 900 కోట్లు,నవంబర్కు మరో 300 కోట్లు చెల్లించలేదని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని ఆయన అన్నారు. విద్యార్థులు ఫీజులు చెల్లించమని అడిగినప్పుడు,ప్రభుత్వం విజిలెన్స్ దాడుల పేరుతో విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోందని ఆయన అన్నారు. హొవిజిలెన్స్ దాడుల పేరుతో విద్యా సంస్థలను బెదిరిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఫీజులు చెల్లించమని అడుగుతున్నప్పటికీ,విజిలెన్స్ దాడులు విద్యార్థులకు తీవ్ర సమస్యలను కలిగిస్తున్నాయని వారు అన్నారు. విజిలెన్స్ దాడుల పేరుతో విద్యా సంస్థలు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తిరస్కరించేలా చేయడం ద్వారా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయాలని కుట్ర పన్నుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఫీజులు చెల్లించి సమస్యను పరిష్కరించాలని,లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యేలను అడుగడుగునా అడ్డుకుంటామని వారు అన్నారు. హొఈ బకాయిల పేరుతో, ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల నుండి డబ్బు డిమాండ్ చేస్తున్నాయి. హొసర్టిఫికెట్లు అడిగినప్పుడు,విద్యార్థులు ముందుగా డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. హొప్రభుత్వం దీనికి హామీ ఇచ్చి,వేధిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలలు కూడా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థులపై ముందస్తుగా ఫీజులు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో కూడా ఫీజులు వసూలు చేస్తున్నాయి. హొప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటి) పేరుతో విద్యార్థుల ఖాతాల్లో నిధులను జమ చేస్తోంది. హొ వాటిని చెల్లించాలని వారిపై ఒత్తిడి తెస్తున్నారు. హొఅందుకే ప్రభుత్వం ఫీజులపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని పాత బకాయిలను విడుదల చేయాలి. "స్కాలర్షిప్లు ప్రభుత్వ దాతృత్వం కాదు, రాజ్యాంగబద్ధమైన హక్కు."వాటిని సాధించడానికి జిల్లాల్లో నిర్వహించే కార్యాచరణ ప్రణాళికలో పాల్గొనమని మేము మిమ్మల్ని కోరుతున్నాము. హొగత ప్రభుత్వంలో 8,158 పెండింగ్ నిధులు ఉండగా,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు గడిచినా పెండింగ్ నిధులను విడుదల చేయలేదు. మొత్తం 10,300 కోట్ల నిధులు బకాయిలుగా పేరుకుపోయాయి. హొఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వారు ప్రతీకారంగా వ్యవహరిస్తున్నారు. 14 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ,వెనుకబడిన తరగతులు,మైనారిటీ విద్యార్థుల గౌరవం దెబ్బతింటోంది. హొప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేయడమే కాకుండా,సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల బకాయిలు,స్కాలర్షిప్ బకాయిలు,మెస్ బకాయిలను కూడా విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,హిందూ రాణి,ధరావత్ జగన్ నాయక్ నాయకులు జ్యోతిబాస్,జగన్,సురేష్,మోహన్,రాజేష్,వెంకటేష్,కావ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

**-ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే.మదార్.**



బయ్యారం:నవంబర్.04.(నిజం చెపుతాం)నవంబర్1నుండి9వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరపాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం బయ్యారం మండలం గురిమెళ్ళ గ్రామంలో బట్టు అంజన్న(సురేషన్న) సైదులన్న స్మారక స్థూపంపై పార్టీ గ్రామ కార్యదర్శి తోలెం నర్సన్న జెండా ఆవిష్కరించి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారుఅఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్ టియు)రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే. మదార్ పాల్గొని మాట్లాడుతు భారత విప్లవోద్యమ చరిత్రలో అనేక మంది కమ్యూనిస్ట్ విప్లవకారులు విప్లవోద్యమ నిర్మాణం కోసం,ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. నవంబర్ నెలలోనే కమ్యూనిస్టు విప్లవకారులైన అగ్రశ్రేణి నాయకులు,కార్యకర్తలు అమరులైనారని అన్నారు. మార్క్సిజం,లెనినిజం,మావో ఆలోచనా విధానాన్ని మార్గదర్శకంగా తీసుకొని నక్సల్బరి,శ్రీకాకుళ రైతాంగ పోరాటాలు ముందుకు వచ్చాయని,ఈ పోరాటాల ప్రభావంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో గోదావరి లోయ విప్లవోద్యమానికి పునాదులు వేశారని,ఈ విప్లవోద్యమ స్ఫూర్తితో అనేక మంది ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల తరపున నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు. ప్రభుత్వం ఉద్యమాలను ఉక్కుపాదంతో అణిచివేయాలని అనేక కుట్రలు పన్ని ఎంతోమంది విప్లవకారులను నిర్దాక్షిణ్యంగా,క్రూరంగా కాల్చి చంపిందని అన్నారు. విప్లవకారుల నాయకత్వంలో పది లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టు విప్లవ కారులకు ఉందన్నారుఅమరవీరులను స్మరించుకుంటూ సంస్మరణ సభలు జరుపుకోవడం అంటే వారి త్యాగాలను,ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడమే. అమరవీరులను స్మరించుకుంటూ ప్రతిఘటన ఉద్యమాలను నిర్మించినప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని వారు అన్నారు. గ్రామ,గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు జరుపాలని పార్టీ శ్రేణులకు,ప్రజలకు మాదార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ,ప్రజా సంఘాల మండల,జిల్లా నాయకులు తోలెం కార్తీక్,నవీన్,సమ్మయ్య,వీరన్న,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలలుగా నిరసనలు తెలియజేస్తున్న మహిళలపై కరుణ చూపని ఎమ్మెల్యే.

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్.**



తొర్రూరు నవంబర్ 04(నిజం చెప్పుతాం)ఆరు నెలల నుండి ఇండ్లు లేని నిరుపేద మహిళలు పలు రకాలుగా నిరసన తెలుపుతున్న సాటి మహిళలనే భావనతో కూడా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కరుణ చూపకపోవడం విడ్డూరమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ విమర్శించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని గోపల గిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తి అయిన డబుల్ బెడ్ రూముల వద్ద సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలు చెట్టు కింద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ ఆరు నెలలుగా వివిధ రకాలుగా అధికారులు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు పలు రకాల నిరసనలు తెలియజేస్తున్న కూడా ఎమ్మెల్యేకు సాటి మహిళలని కూడా కరుణ కలగడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సాటి మహిళలు పడుతున్న బాధలను అర్థం చేసుకొని మహిళల వద్దకు వచ్చి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి అమీర్, సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, సిపిఎం పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు రెడ్డబోయిన అరుణ, గద్దల మంజుల, గుజ రేణుక రవి, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు రేవూరి శీను, రెడ్డబోయిన నరేష్, భరత్, గుండ్ల వెన్నెల, పత్రి అనూష, భారతమ్మ, వెంకటమ్మ, మంజుల కృప తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ ద్వారా పత్తి ఎకరాకి ఏడు క్వింటాళ్ళు మాత్రమే కొనాలానే నిబంధనని రద్దు చేయాలి ఆవిడపు ప్రణయ్

ఆసిఫాబాద్ నవంబర్ 4 (నిజం చెపుతాం) సీసీఐ యధా విధంగా 12 క్వింటాళ్ళు పత్తి కొనుగోలు చేయాలి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ సీసీఐ ధ్వారా పత్తి ఎకరాకి ఏడు క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేసే నిబంధనని రద్దు చేసి యధావిధంగా 12 క్వింటాళ్ళు పత్తి కొనుగోలు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రేకి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు కాలం కష్టపడి పండించిన పంటను ఓవైపు ప్రకృతి ముంచుతుంటే మరోవైపు సిసిఐ కొనుగోలు నిబంధనలు రైతులను తీవ్ర ఆందోళన గురిచేస్తున్నారు గతంలో ఎకరానికి 12 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేసేవారని ఇప్పుడు ఈ ఏడు క్వింటాళ్లు మాత్రమే కొన్ని నిబంధన వలన పత్తినీ ప్రైవేటు వ్యాపారులకు అమ్మాల్సిన పరిస్థితి వచ్చిందని దీంతో రైతులు క్వింటాలకు రెండువేలకి పైగా నష్టపోయే అవకాశం ఉందన్నారు ప్రభుత్వం వెంటనే ఏడు క్వింటాళ్లు కొనే నిబంధనను రద్దుచేసి యధావిదంగా ఎకరాకు 12 క్వింటాళ్లు కొనాలని కోరారు వినతి పత్రం ఇచ్చిన వారిలో బీసీ యువజన సంఘం మెంగ్రే ఆకాష్,

# పాముకుంట బీరప్ప దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



రాజపేట,నవంబర్4(నిజంచెపుతాం)మండలంలోని పాముకుంట కురుమ సంఘం సభ్యులు మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని, బీరప్ప దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా చెట్కూరి వెంకటయ్య,ఉపాధ్యక్షుడిగా గుంటి అశోక్,ప్రధాన కార్యదర్శిగా గుంటి శ్రీరాములు,సహాయ కార్యదర్శిగా గుంటి సహదేవ్,కోశాధికారిగా ఒగ్గు అనిల్, కార్యవర్గ సభ్యులుగా చెట్కూరి అయోధ్య,కాకళ్ళ నవీన్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ కురుమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తుని పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్లో టెన్త్ విద్యార్థి మృతి

**- స్టడీ రూమ్ లో ఉరేసుకున్నాడని చెబుతున్న యాజమాన్యం**

**- చదువు ఒత్తిడి తట్టుకోలేకనే చనిపోయినట్టు పోలీసులు కేసు నమోదు..**



నిజం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, తుని పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్లో విద్యార్థి మృతి కలకలం రేపింది. పదో తరగతి చదువుతున్న లోవకొత్తూరు పంచాయతీ సీతయ్యపేట గ్రామానికి చెందిన కోంద్రు కార్తీక్ (15) సోమవారం రాత్రి స్కూల్ మేడ మీద ఉన్న స్టడీ రూమ్ లో ఉరేసుకుని చనిపోయాడని స్కూల్ యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించింది. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు విచారణ ప్రారంభించారు. స్కూల్ సిబ్బందితోను, స్టడీ రూమ్ అబ్జర్వర్ తోను మాట్లాడారు. సోమవారం సాయంత్రం వరకు కార్తీక్ అందరితోనూ సరదాగానే గడిపాడని తోటి విద్యార్థులు చెప్తున్నారు. రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలకు సైతం హాజరయ్యాడని చెప్పారు. సాయంత్రం గదిలోనే ఉండిపోయాడని స్టడీ అవర్ కి రాలేదని కార్తీక్ స్నేహితులు తెలిపారు. ఈ సమయంలో ఏం జరిగిందో తెలియదని స్టడీ అవర్ అనంతరం తాము వెళ్లి చూడగా ఉరేసుకుని కనిపించాడని సహచర విద్యార్థులు తెలిపారు. చదువు ఒత్తిడి తట్టుకోలేకనే కార్తీక్ చనిపోయాడని ప్రాథమిక విచారణలో తేలిందని మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

# రామచంద్రపురంలో బీజేపీ శ్రేణుల సమావేశం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 4..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణ బీజేపీ అధ్యక్షుడు దునే శ్రీనివాస్ అధ్యక్షతన బిజెపి నాయకులు కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. పట్టణ బిజెపి ఇంచార్జ్ గా నియమితులైన బిజెపి సీనియర్ నాయకులు అవసరాల వెంకటరమణమూర్తి ముఖ్య అతిథిగాను రామచంద్రపురం మండల బిజెపి ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పర్యవేక్షకునిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ ఇంచార్జ్ వెంకటరమణమూర్తి క బిజెపి శ్రేణులచే స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఇంటింటా స్వదేశీ నినాదంతో ఇంటింటికీ స్వదేశీ స్టిక్కర్స్ అతికించారు.శక్తి కేంద్రాలు పోలింగ్ బూత్ కమిటీలు గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో గంగవరం మండలం బిజెపి ఇంచార్జి రాఘవేంద్ర, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, మాధవభట్ల కృష్ణమూర్తి, గొర్రెల శ్రీను, కుప్పెల సూర్యనారాయణ, రాయుడు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందజేత.



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 04 ( నిజం చెపుతాం)నారాయణపేట మండలంలోని కోటకొండ, బండకొండ, చిన్న జట్రం, సింగారం, జిలాల్పూర్ , గ్రామాలకు చెందిన చెందిన 75 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ శనివారం నారాయణపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి ,మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి లు లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందనీ ఇప్పటికే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలు కూడా జరుగుతున్నాయని అన్నారు, కాబట్టి లబ్ధిదారులు తప్పకుండా ప్రభుత్వం చెప్పినట్టుగా ఇల్లు నిర్మించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డి ఈ. హరికృష్ణ, ఎంపీడీవో సుదర్శన్, ఏ ఈ స్వాతి, కోటకొండ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శిలు, చాణిక్య రెడ్డి, శ్రీను, రమేష్, శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి నోట శివనామ స్మరణం! ప్రతి ఒక్కరి కంట ఆ పరమశివుని రూప దర్శనం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 నిజం చెపుతాం ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి కార్యవర్గ సభ్యులఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు మొదటగా దీపారాధన తో ప్రారంభమై చూడముచ్చటగా అలంకరించిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాధ రామానుజ జీయర్ స్వామి చే అనుగ్రహ భాషణం, ప్రవచనా సూక్తులతో అదేవిధంగా కార్తీక మాస దీపం యొక్క గొప్పతనం గురించి వివరించారు. తరువాత రుద్రాభిషేకం, అర్చకులచే మహా మంగళ హారతులు భక్తులను మైమరిపించాయి ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భగాయత్ వాసులు, మహిళలు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమేశ్వరుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 4 నిజం చెపుతాం యూసఫ్ గూడ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ తవిడబోయిన గిరిబాబు కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ ఇంచార్జ్, పబ్బోజు బిక్షపతి చారి విశ్వబ్రాహ్మణ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి





**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 నిజం చెపుతాం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తో కలిసి పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కలిపించడంతో పాటు పదేండ్లలో బీఆర్ఎస్ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆత్మ గౌరవం పెంచే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పెద్దపీట వేస్తున్నామని అలాగే రాష్ట్రం లో మహిళలందరినీ కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని ఆమె తెలిపారు. మహిళా సంఘాల ద్వారా వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఓటరు పైన ఉంది, అని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ఉన్నారు. రాబోయే ఉపఎన్నికలో ఈ విశ్వాసం ఓటు రూపంలో ప్రతిఫలించి, నవీన్ యాదవ్ ఘన విజయం సాధిస్తారని తెలిపారు

# బండారి వ్యవసాయ క్షేత్రంలో బండారి జంగారెడ్డి 20 వ వర్ధంతి

**- బండారి జంగారెడ్డి సమాధికి నివాళు లర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బండారి కుటుంబ సభ్యులు**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 4 సూర్యదిశ బండారి జంగారెడ్డి 20 వ వర్ధంతి సందర్భంగా చీర్యాల లోని బండారి వ్యవసాయ క్షేత్రం లో సమాధికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బండారి నర్సింహా రెడ్డి వెంకట్ రెడ్డి నీలం రెడ్డి వారి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలులో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి కృషి





**- పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 నిజం చెబుతాం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ఎడతెరిపి లేకుండా ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం తగిన స్థలాన్ని గుర్తించే దిశగా విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పలు ప్రాంతాలను పర్యటించారు ఈ పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రవి సూచించారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ, "ప్రజల ఇబ్బందులు మాకు ముఖ్యమైనవి విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఇంటికీ స్థిరమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తున్నాం అలాగే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన విద్యుత్ అధికారులకు ఏ ఈ సత్యనారాయణ రెడ్డి కి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో ఏ ఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ మెన్ భాస్కర్, కాంట్రాక్టర్ లు రాంగోపాల్ రావ్, శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డాక్టర్ డి ఓం ప్రకాష్



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 04(నిజం చెపుతాం)రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పట్ల ప్రముఖ సామాజిక సేవకర్త,ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి. ఓం ప్రకాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని, రోడ్లపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు సన్మానం

**- సేవాలాల్ ధర్మ ప్రచారక్ ఆడే ప్రేమ్**





మహారాజ్ ఇచ్చోడ నవంబర్ 04,(నిజం చెపుతాం):తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని నాగోబా దేవాలయనీ దర్శించుకున్నరు. ఈసందర్భంగా సేవాలాల్ ధర్మ ప్రచారక్ ఆడే ప్రేమ్ మహారాజ్ మంగళ వారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెస్రం వేంకట్ రావు పలటేల్, మెస్రం జంగుబాపు దేవారి, మేస్రం అనంద్ రావు టేంపుల్ చైర్మన్, మెస్రం నాగనాథ్ మాజీ సర్పంచ్,ఆదివాసీ నాయకులు బారిక్ రావు,శ్రీకాంత్, కేస్లాపూర్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభ నిర్వహించిన ఐపీఎస్ ఐఎఫ్ఎస్ అధికారులు

నెరదిగొండ నవంబర్ 04(నిజం న్యూస్, ప్రతినిధి ): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామపంచాయతీలో ఆల్ ఇండియా (ఐఏఎస్) (ఐపీఎస్) ఆఫీసర్లు 5 గురి టీమ్ కుమారి గ్రామంలో నాలుగు రోజులపాటు గ్రామంలో ఉండి. పాఠశాలలను సందర్శించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామసభ నిర్వహించి ప్రజలకు ఇంకా ఏమైనా పథకాలు ఉన్నాయని గ్రామసభలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పిల్లలతో మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థి విద్యార్థులకు భవిష్యత్తులో మాట్లాడుతూ విద్యార్థులు ఎదగాలి అంటే కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఇందులో అధికారులు రిషిత కుమారి ఐఎఫ్ఎస్, మయాంక్ ముద్గిల్ ఐపీఎస్, ఆశిష్ బిగోని ఐఎఫ్ఎస్, అంత్ర మేడన్ ఐఇఎస్, ఓం శుక్ల ఐఎస్‌–ఎస్, మండల అధికారులు ఎంపీడీవో శేఖర్, ఆర్ ఐ నాగోరావ్ ,



ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీష్, పి ఆర్ జె ఈ రాథోడ్ దినేష్, ఎంపీ ఓ శ్యాంసుందర్,ఏ ఈ ఓ సాయి కీర్తన, కుమారి పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ దత్త హరి, టి ఏ వినోద్,ఎఫ్ఏ రాజేశ్వర్,జిపిఓ పెద్దులు, మాజీ సర్పంచ్ ఓర్స రాజు యాదవ్, కారోబార్ రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా వచ్చిన ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఇచ్చోడ నవంబర్ 04,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన స్థానిక ఎంపీడీవో నరేష్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఎంపీడీవోను శాలువాతో ఘనంగా సన్మానం సన్మానించారు. అదేవిధంగా శుభాకాంక్షలు తెలుపుతూ వారితో మండల అభివృద్ధి గురించి వివిధ పనుల పర్యవేక్షణ గురించి మాట్లాడారు. అలాగే ఎంపీడీవో నరేష్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్ ,ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ మనాటి చైర్మన్ ముస్తఫా, డిస్టిక్ ఎస్సీ సెల్ సెక్రెటరీ జైపాల్, ఏఎంసీ డైరెక్టర్ బైరి లచ్చన్న, ఆత్మ చైర్మన్ షేక్ గౌస్, ఆత్మ చైర్మన్ శివకుమార్ ,మాజీ ఉప సర్పంచ్ షేక్



మహబూబ్ , ఇచ్చోడ మండల మైనార్టీ చైర్మన్ షేక్ రషీద్ ఇచ్చోడ మండలఎస్సీ సెల్ అధ్యక్షులు పట్ల గోవర్ధన్, గమధుకర్, బుద్ధి లక్ష్మణ్, ప్రవీణ్ పటేల్ గారు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారి సౌదరపు చిన్మయిని పరామర్శించిన భూక్యా జాన్సన్ నాయక్

జన్నారం,నవంబర్ 04,(నిజం చెపుతాం న్యూస్)
కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సౌదరపు నరేష్ కుమార్తె చిన్నారి సౌదరపు చిన్మయి బ్రెయిన్ ట్యూమర్ తో హైదరాబాద్ లోని రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఈరోజు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.



# ప్రత్తి పంట పైన క్షేత్ర ప్రదర్శన

నేరడిగొండ నవంబర్ 04 (నిజం న్యూస్, ప్రతినిధి):నేరడిగొండం మండలం లోని లక్కంపూర్ గ్రామంలో రైతు నర్సయ్య వ్యవసాయ పొలంలో రాశి నూతన రకం అమెజ్ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు కంపనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాలకు ఉన్నపటికీ ఈ రకం ప్రత్తి లో వచ్చే చీడ పీడలని తట్టుకొని కాయ సైజు పెద్దగా వుండి ముందుగా కాపుకు వచ్చి కాయలు దగ్గర దగ్గర ఉండి మొదటి తీత లో ఎకరానికి 6 క్వింటాలు దిగుబడి ఇస్తుంది. మరియు రాశీ కంపనీ విత్తనాలు రైతులకు చాల నమ్మకమైన విత్తనాలు ప్రత్తి లో వచ్చే తామర పురుగు ,గులాబీరంగు తెల్ల దోమ,వివిధ చీడ పురుగుల గురించి



అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు రాశి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# లోకేశ్వరాలయంలో దీపోత్సవం






లోకేశ్వరం, నవంబర్ 04(నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రలోని శివాలయంలో సోమవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దీపోత్సవం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ దీపోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తులు ఓంకారం, శివలింగం,స్వస్తిక్,ఆకారాలలో దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అములు మాట్లాడుతూ....శివ కేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తిక మాసంలో పిండి దీపాలను వెలిగించడం,నైవేద్యాలు సమర్పించడం వల్ల పరిపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు,కార్యసిద్ధి, లభిస్తాయని పేర్కొన్నారు.

# జగదాంబ సేవాలాల్ మందిర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**- న్యాయవాది పంద్రం శంకర్**

ఇచ్చోడ నవంబర్ 04,(నిజం చెపుతాం) హైదరాబాద్ లోని దేవాదాయ శాఖ కార్యాలయంలో నూతన కమీషనర్ బాధ్యతలు స్వీకరించిన ఎస్ .హరీష్ తో కలిసి బోథ్ మండల కేంద్రం లో నిర్మింస్తున్న జగదాంబ సేవాలాల్ మందిర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనీ అన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న నేరేడిపల్లి మార్కండేయ పార్డి బి పరుపులపల్లి గ్రామాల మందిరలకు టెండర్ అప్రూవల్ తొందరగా ఇవ్వాలని పేర్కొన్నారు .కమిషనర్ కవలలిసి దరఖాస్తు ఇచ్చిచారు . మరియు కమిషనర్ సానుకూలంగా స్పందించారు . మంగళవారం న్యాయవాది పంద్రం శంకర్ ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఆయనతో పాటు జూగ్నక్ కైలాష్, తోడషం మధు ,తోడషం నగేష్ , తదితరులు ఉన్నారు.




# ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ని కలిసిన బోథ్ నూతన సీఐ డి. గురు స్వామి




నేరడిగొండ నవంబర్ 04(నిజం న్యూస్, ప్రతినిధి ):ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బోథ్ సర్కిల్ పరిధిలో ఉన్న రెండు పోలీస్ స్టేషన్లలో గంజాయి, గుడుంబా వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా కృషి చేయాలని, పోలీసు విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని సూచించారు.
గతంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలలో సేవలు అందించిన డి. గురుస్వామి, నూతనంగా బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. అంతకు ముందు స్పెషల్ బ్రాంచ్, వరంగల్ నందు విధులు నిర్వర్తించి, ఆదిలాబాద్ జిల్లాలో బోథ్ సీఐగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన డి. గురుస్వామి,జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో నేర నియంత్రణ, ప్రజా రక్షణ, శాంతి భద్రత పరిరక్షణలో నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు.

# జన్నారం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

**- అతివేగంతో బైక్ ను ఢీకొన్న లారీ డ్రైవర్**
**- ప్రమాదంలో ఒకరి మృతి...మరొకరికి తీవ్ర గాయాలు**

జన్నారం,నవంబర్ 04,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడా ప్రధాన రహదారిపై ఉదయం 7 గంటల సమయంలో లక్షెట్టిపేట వైపు నుండి వస్తున్న లారీ జన్నారం వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనంను అతివేగంతో ఢీకొనడంతో సింగరాయిపేట గోండుగుడా కి చెందిన అడాయి మారుతి వయస్సు (25) అక్కడికక్కడే మృతి చెందాడు.మరో వ్యక్తి జన్నారం మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన చుక్క గంగాధర్ గా గురించారు.అతని యొక్క కాలు,చేయి విరగడంతో అతనిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష పేర్కొన్నారు.

# పేద విద్యార్థుల చదువులను ఆపొద్దు





నేరడిగొండ నవంబర్ 04(నిజం న్యూస్, ప్రతినిధి ) బోథ్ గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో డిగ్రీ కళాశాలలన్నీ అంధకారంలోకి నెట్టబడ్డాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు చెల్లించాలని వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎల్కూచి రాజశేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందన లేకపోవడంతో వేరే దారి లేక ఈ నెల 3వ తేదీ నుంచి నిరవధిక బంద్ పాటిస్తున్నామని ఆయన తెలిపారు. ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం బోథ్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యాపకులతో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి. 2008లో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే గొప్ప ఆశయంతో ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు.అయితే, గత మూడేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో ఈ పథకం లక్ష్యం ఈరోజు పూర్తిగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.నిధులు విడుదల కాకపోవడంతో ఇటు కళాశాల యాజమాన్యాలు అటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజశేఖర్ అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ఫీజులు కట్టలేని నిస్సహాయ స్థితిలో ఉన్న విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.తమకు ప్రభుత్వంపై ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేసిన రాజశేఖర్, ప్రభుత్వం తమ బాధ్యతగా చెల్లించాల్సిన బకాయి డబ్బులను విడుదల చేయకపోవడం వల్ల తమ కళాశాలల మనుగడ, అధ్యాపకుల ఉద్యోగాలు ప్రశ్నార్థకంగా మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, కళాశాలలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు తమకు జీతాలు కూడా ఇవ్వలేని దీన పరిస్థితుల్లో ఉన్నాయని వాపోయారు. బకాయిల విడుదల ఆలస్యమైతే, తామంతా నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్కూచి రాజశేఖర్, యాజమాన్యం సభ్యులు ప్రవీణ్ రెడ్డితో పాటు అధ్యాపకులు ముత్యం సతీష్, కార్తీక్, ఆడెపు ప్రసాద్, రాజేశ్వర్, సురేష్, పండరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థికి ఘనంగా సన్మానం

ఇచ్చోడ నవంబర్ 04,(నిజం చెపుతాం) మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే నర్సాపూర్ బాయ్స్ లో ఇంటర్ వరకు కష్టపడి చదివి తోటి విద్యార్థులకు తలమానికమైన మా ఆణిముత్యం హుడే.సాయి కృష్ణ ఎం.బి.బి.ఎస్ లో ర్యాంకు సాధించి ఆదిలాబాద్ రిమ్స్ మేడికల్ కాలేజీలో సీటు సాధించాడు . ప్రిన్సిపల్ ఆర్.నారాయణ మంగళవారం మాట్లాడుతూ మా అందరికీ గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సాయికృష్ణను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో అనిల్ , నంద, షకీల్, హర్షిత్ , జగదీష్ , గణేష్ , శంకరయ్య, రాహుల్ , ప్రవీణ్ , విజయ్ , శ్రావణి, ఆశమ్మ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావును కలిసి సానుభూతి తెలిపిన గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు..

శేరిలింగంపల్లి, నవంబర్ 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్య నారాయణరావు ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన విషయం విదితమే, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం రోజున హైదరాబాద్ కొకపేట లోని వారి నివాసంలో హరీష్ రావును కలిసి దివంగత తన్నీరు సత్య నారాయణరావు చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి హరీష్ రావుకి సానుభూతిని తెలియజేసిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, ఇతర గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రెండోసారి కూడా నిరాశే







శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ మంగళవారం నవంబర్ 4( నిజం చెపుతాం న్యూస్ ) ఇందిరమ్మ ఇళ్ల కోసం మొదటిసారి దరఖాస్తు చేసుకున్న వారి అప్లికేషన్స్ వెరిఫికేషన్ సమయంలో మిస్సయినందున వారికి తెలంగాణ ప్రభుత్వం తరఫున రెండో అవకాశం కల్పించారు ఇందులో భాగంగా ఫిబ్రవరి లో నిరుపేద ప్రజలు రెండోసారి వార్డ్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న మూడు నెలల తర్వాత ఇందిరమ్మా యాప్ లో ఆన్లైన్ చూపించడం జరిగింది అప్లికేషన్ నెంబర్ దరఖాస్తు దారిని పేరు మరియు అప్లికేషన్ నాట్ స్టార్ట్ అని చూపించింది, ఇప్పుడు ప్రస్తుతం నవంబర్లో అప్లికేషన్ స్టేటస్ మళ్ళీ చూస్తున్నట్లయితే ప్లీజ్ కాంటాక్ట్ ప్రజా సేవా కేంద్రం ఎంపీడీవో ఆఫీస్ అప్లై అని చూపించడం జరుగుతుంది ఇది చూసిన ప్రజలు మేము రెండుసార్లు అప్లికేషన్స్ పెట్టుకున్న మేము ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన కూడా మా అప్లికేషన్స్ ని ఎందుకు ఆన్లైన్లో నుంచి తీసివేయడం జరుగుతుంది.మాకు సొంత స్థలము లేదు, సొంత ఇల్లు లేదు అని వాపోతున్నారు, ఇలా ఎన్నిసార్లు అప్లికేషన్ పెట్టుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు . వార్డ్ ఆఫీస్ కి వెళ్లి అక్కడున్న అధికారులను ప్రజలు అడుగుతే మండల ఆఫీస్ కి వెళ్ళండి అని చెబుతున్నారు,మేము ఇక్కడ ఇందిరమ్మ దరఖాస్తు తీసుకోము అని దురుసుగా ప్రవర్తిస్తున్నారు, ఇదే విషయంలో మండల ఆఫీస్ కి వెళ్లిన ప్రయోజనం లేకుండా పోతుంది గత రెండు రోజులుగా మండల్ ఆఫీస్ కి వెళ్లిన అక్కడ ఎమ్మార్వో సార్ సమయానికి ఉండడం లేదు అందుమూలంగా నిరాశతో ప్రజలు వెనుతిరిగారు, ఇందిరమ్మ ఇల్లు హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేసినా సరైన స్పందన లేదని ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# హాజరుద్దీన్‌కు ఎమ్మెల్సీ రాకుండా మంత్రిని ఎలా చేస్తారు

## - మీర్జాపూర్ ఘటనలో ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వనిదే తప్పు

సోమాజిగూడ, నవంబర్ 4(నిజం చెప్తాం): భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మొహమ్మద్ అజరుద్దీన్ ని తెలంగాణ మంత్రివర్గంలో మంత్రిగా నియమించడం రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యకులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. మంగళవారం సోమజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇది భారత ఎన్నికల సంఘ విధానపరమైన ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ల స్ఫూర్తికి ఆయన నియామకం విరుద్ధమని , ప్రస్తుతం కోడ్ అమలులో ఉన్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సుమారు లక్ష ఇరవైవేల మంది ఓట్లను ప్రభావితం చేయడానికి ఉద్దేశించిన రాజకీయచర్య గా పేర్కొన్నారు. తెలంగాణ గవర్నర్ని, భారత ప్రధాన ఎన్నికల కమీషనర్, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారులు అజరుద్దీన్ మంత్రిత్వ నియామకాన్ని తక్షణమే నిలిపివేయాల్సింది గా అలాగే ఉప ఎన్నికల కాలంలో ఆయన జుబ్లీహిల్స్ నియోజకవర్గంలో పర్యటించకుండా నిషేధం విధించాలని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ మహిళా అధ్యకురాలు కె. ఇందిరా మాట్లాడూతూ, చేవెళ్ల నియోజకవర్గంలో జరిగిన భారీ రోడ్డు ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు రాష్ట్రీయ లోక్ దళ్ తరుపన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తెలంగాణలోని అన్ని రహదారులను డబుల్ లేసులుగా విస్తరించాలని, అలాగే రోడ్డపై నడుస్తున్న వేలాది అన్ఫిట్ వాహనాలను తక్షణమే తొలగించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారి పై కఠిన చర్యలు తీసుకోవాల్ని ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని వాడాలని, ప్రతి బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ దుర్ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి, రవాణా మంత్రి, రహదారులు %ఌ% భవనాల మంత్రులదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ లోక్ దళ్ నాయకులు ఎం. ఎస్. బైగ్ హైదరాబాద్ అధ్యకుడు, బీరప్ప యాదాద్రి భువనగిరి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు రిషభ్, విశాల్, మల్లేశ్, నరసింహరావు, సిద్ధం కుమార్ తదితరులను పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున ఇంటింటి ప్రచారం

శేరిలింగంపల్లి, నవంబర్ 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జూబిలీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్,బీ ఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. సోమవారం రోజు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం ను చేసారు. బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద భాస్కర్ రావు తో కలిసి బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మ ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థించడం జరిగింది. ప్రజల నుండి అనూహ్యంగా స్పందన రావడం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉత్సాహం ను ఇచ్చిందని తప్పక బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధిస్తారు అని శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు.



ఈ కార్యక్రమంలో నీలేష్, సతీష్, మైనారిటీ నాయకులు అహ్మద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలు ఇల్లు కట్టు పోవడం.. కాంగ్రెస్ లక్ష్యం..





## -ఎమ్మెల్యే తెల్లం..

చర్ల నవంబర్ 4 (నిజం చెపుతాం) నిరుపేదలు ఇల్లు కట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే కెకాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు మంగళవారం చర్ల రైతు వేదికలో. అధికారులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇల్లు లేకుండా నిరుపేదలు ఉండొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం స్పెషల్ కోట కింద గిరిజనులకు 294 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఇల్లూరు ఇల్లు మంజూరైన లబ్ధిదారునికి ఇళ్ల పట్టాలని పంపిణీ చేశారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు. సొసైటీ చైర్మన్ పరుచూరి రవికుమార్ మండల అధికారులు తాహసిల్దార్. ఎం. శ్రీనివాస రావు.ఎంపీడీవో ఈదయ్య. ఏపిఎం లక్ష్మీ దుర్గ. కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల పట్టాదారులు పాల్గొన్నారు.

# శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన విద్యార్థినికి రెండు బంగారు పతకాలు...

## - అభినందించిన కళాశాల యాజమాన్యం...

గండిపేట్, నవంబర్ 4 (నిజం చెపుతాం): పట్టుదలతో చదివితే విద్యార్థినులు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ కె. రాధా కిషన్ రావు అన్నారు. వట్టినాగులపల్లిలోని శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల, పి. హేమశ్రీ యొక్క అసాధారణ విజయాన్ని గర్వంగా జరుపుకుంది. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ఆమె అసాధారణ విద్యా ప్రతిభకు గుర్తింపుగా రెండు బంగారు పతకాలను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణగా చదివితే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని పట్టుదలతో చదవాలని పిలుపునిచ్చారు. కళాశాల కు చెందిన విద్యార్థిని హేమశ్రీకి రెండు బంగారు పథకం రావడం గొప్ప విషయమని అన్నారు. జె ఎన్ టి యు హెచ్ అనుబంధ కళాశాలలన్నింటిలోనూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) లో ఉత్తమ ఔట్గోయింగ్ విద్యార్థిగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. విద్యార్థిని ఆదర్శవంతమైన ఆల్ రౌండ్ పనితీరు, నాయకత్వం, శ్రేష్టత పట్ల నిబద్ధత తో ఈ బంగారు పథకం సాధించారని గుర్తు చేశారు. ఈ అద్భుతమైన విజయం 2012 నుండి శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు ఎనిమిదవ బంగారు పథకాన్ని సాధించిందని చెప్పారు. విద్య నైపుణ్యాన్ని సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో సంస్థ



యొక్క అంచలంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనమని తెలిపారు. కళాశాల తన రజతోత్సవ సంవత్సరాన్ని జరుపుకుంటున్నందున మహిళా సాంకేతిక విద్యలు 25 సంవత్సరాల శ్రేష్టతకు ప్రతీకగా ఈ విజయం చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. హేమ శ్రీ పట్టుదల అంకితభావం, శ్రేష్ఠత కోసం చేసిన కృషిని ప్రశంసించిన ప్రముఖుల స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలతో ఈ కార్యక్రమం గొప్పగా చేయబడింది. అసాధారణ మైలురాయిపై ఆమెను అభినందించడంలో అధ్యాపక బృందంతోపాటు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో సలహాదారులు సీఈఓ-ఐ ఐ క్యూ ఏ డాక్టర్ టి. రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నర్మద, డాక్టర్ బి. నరేంద్ర కుమార్, హెచ్ ఓ డి- ఐటీ, డీన్ ఐఐసీ, ఔట్రీచ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.


# ఆచర్లగూడెం, అనసాగరం గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన ఏ ఎం సి చైర్మన్ సీతారాములు


పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 04 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం పరిధిలోగల ఆచర్లగూడెం, అనసాగరం గ్రామలలో డీసీసీబీ, డీసీఎంస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.ఈ సందర్బంగా మాట్లాడుతూ రైతులందరు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో రైతులు పండించిన పంటలను అమ్మటం కోసం ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి, ఏవో రాధా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణరెడ్డి , మార్కెట్ డైరెక్టర్ సురేపల్లి రవి, మేళ్లచెర్వు నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, ఏఈఓ అరవింద్, రైతులు గుడవర్తి నాగేశ్వరావు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# మెడికల్ షాప్ లపై డ్రగ్స్ ఇన్స్పెక్టర్ల దాడులు





మాడ్గుల నవంబర్ 04 (నిజం చెపుతాం): మెడికల్ షాపుల యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ స్రవంతి హెచ్చరించారు. డ్రగ్స్ డిప్యూటీ డైరెక్టర్ అంజమ్ అబిదా ఆదేశానుసారంగా రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ జి ప్రసాద్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్,మాడ్గుల, తలకొండపల్లి,కడ్తాల్ మండల కేంద్రాలలోని ఐదుగుగు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ల బృందం అస్మికంగా మంగళవారం దాడులు నిర్వహించారు.ఈ దాడులలో నిబంధనలు ఉల్లంఘించిన 12 షాపుల నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు అందజేసినట్టు వారు తెలిపారు.మాడ్గుల మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఔషధాలు అమ్ముతున్న ఓ నిర్వాహకులను హెచ్చరించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఈ మేరకు నిర్వహించిన దాడుల సమాచారం తెలుసుకున్న మెడికల్ షాప్ ల నిర్వాహకులు ఇర్విన్,మాడ్గుల వీటితో పాటు కొన్ని గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు మెడికల్ షాపులు, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాల నిర్వాకులు మూసివేసి ఉండడంతో మండల ప్రజలు పలువురు పలు రకాలుగా చర్చించుకోవడం కోసమేరుపు.

# అరోమా కాఫీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

కల్లూరు నవంబర్04(నిజం1 న్యూస్): కల్లూరు మున్సిపాలిటీ మెయిన్ రోడ్ లో చంద్రుపట్ల రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన అరోమా కాఫీ షాపును సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మంగళవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాఫీ షాప్ యాజమాన్యాన్ని అభినందించి, వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు .ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ మండల ప్రజలు కొరకు రుచికరమైన టీ ,కాఫీ అందించాలనే ఉద్దేశంతో ఈ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని, నవంబర్ 5వ తారీఖు నుండి షాప్ లో అన్ని రకాల టీ, కాఫీ ,లెమన్, గ్రీన్ టీ మొదలైనవి అందుబాటులో ఉంటాయని మండల ప్రజలు వ్యాపార అభివృద్ధికి



సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, చందు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

నాగారం నవంబర్ 04.నిజం చెపుతాంనాగారం మండల పరిధిలోని పసునూరిలో గల తెలంగాణ మోడల్ స్కూల్లో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో మినరల్ ప్లాంట్ మంగళవారం నాడు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ హాజరయి మినరల్ వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని తాగునీటి లోపం లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఒక గొప్ప ముందడుగు అని పరిశుభ్రమైన నీటి వినియోగం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండగలుగుతారన్నారు పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఈ విధమైన సహకారం అందిస్తున్న కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ పిల్లల శారీరక మానసిక అభివృద్ధికి మంచినీరు శుభ్రమైన వాతావరణం ముఖ్యం అన్నారు ఈ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ కలుగుతుందన్నారు .ఈ సందర్భంగా కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సీఇ మేనేజర్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలలో ఉచితంగా వాటర్ ప్లాంట్ ని ప్రారంభిస్తున్నారు అని తెలిపారు అదేవిధంగా వాటర్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలుపుతూ వాటర్ టీజీఎస్ గురించి వివరించారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ టెక్నీషియన్ నాగరాజు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

నాగారం నవంబర్ 04. నిజం చెపుతాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగారం యందు ఆఫీస్ సబారీనేట్ గా పనిచేసిన ముండ్ల వెంకమ్మ పదవీ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఆరోగ్య ఉద్యోగులు, ఆశ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు మాట్లాడుతూ బదిలీ, పదోన్నతులు, పదవీ విరమణ సహజంగా జరుగుతువుంటాయని పదవీ కాలం లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి సేవలు చేసినట్లయితే ప్రజలలో, అధికారుల నుండి పేరు ప్రతిష్టలు, గుర్తింపు పొందవచ్చునని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, డాక్టర్ హర్ష వర్ధన్, %ూంచీూ% అరుణ కుమారి, సూపర్ వైజర్లు వినోద,రామచంద్రూ,నజియా,



నర్సింగ్ ఆఫీసర్ సుజాత, రాజీవ్ సరస్వతీ ,యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# టీకా కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశు వైద్యాధికారి

గరిడేపల్లి నవంబర్ 4 (నిజం చెబుతాం) మంగళవారం రోజు గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని గరిడేపల్లి మండలం కట్టవారి గూడెం మంగాపురం గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య అధికారి డా. డీ. శ్రీనివాస రావు ఆకస్మిక తనిఖీ చేసి, టీకాల కార్యక్రమం పరిశీలించి తగు సూచనలు చేయండం జరిగింది. ఈ కార్యక్రమం లో పశువులకు టాగ్ (చెవు పోగు ) వేయడం, అదేవిధంగా టీకా వేయడం మరియు వేసిన టీకా లెక్కలు భారత్ పశుధన్ యాప్ నందు ఆన్లైన్ చేయడం జరిగింది. మొత్తం చేసిన పశువులు ఆవులు : 36, గేదెలు 358 మొత్తం :394 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ బి రవి, సిబ్బంది ఉపేందర్ రావు,




జవహర్, గోపాల మిత్రలు వీరా రెడ్డి, వెంకటేశ్వర్లు, గోపి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో మహిళ ఆత్మహత్య

నేరేడుచర్ల, నవంబర్ 4/నిజం చెపుతాం న్యూస్:మృతురాలు తవుడోజు అనుష తండ్రి నరసింహ చారి, వయసు 28 సంవత్సరాలు నివాసం నల్గొండ టౌన్ ప్రస్తుత నివాసం విద్యానగర్ నేరేడుచర్ల ఆమెకు గత 9 సంవత్సరాల క్రితం వేములపల్లి కి చెందిన దాసోజు జితేందర్ తో వివాహం అయినది. వారికి ఒక కూతురు యోగిసిద్ధి సంతానం కలదు. అందాజా 7 సంవత్సరాల క్రితం తన భర్తతో విడిపోయినది. 4 సంవత్సరాల క్రితం తన తండ్రి మరణించడంతో నేరేడుచర్ల లోని తన మేనమామ సొల్లేటి సోమాచారి ఇంటి వద్ద అప్పటినుంచి ఉ oటున్నది. అందాజా 1 1/2 క్రితం నేరేడుచర్ల లో ఎస్. ఎస్. రెడీమేడ్ బట్టల షాపు నందు పనిచేస్తున్న సమయంలో నరసయ్య గూడెంకు చెందిన నన్నే పంగు మధు అని అతను పరిచయం



అయినాడు. అతను గత కొద్ది రోజుల నుండి మృతురాలు వేరే వ్యక్తితో మాట్లాడుతున్నదని అనుమానిస్తూ ఆమెను వేధిస్తుండగా అట్టివేదింపులు తట్టుకోలేక తేదీ 02-11- 2025 రోజున మధ్యాహ్నం 02-00 గంటల సమయంలో తను కిరాయికి ఉంటున్న ఇంట్లో చున్నీతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకోగా, తన కూతురు చూసి సోమాచారికి చెప్పగా, వెంటనే ఆమెను మిర్యాలగూడలోని మ్యాక్స్ కేర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె తేదీ 04-11-2025 రోజున ఉదయం 5 -00 గంటల సమయంలో చనిపోయినది. మృతురాలి మేనమామ సొల్లేటి సోమాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది.- %ూ%. రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నేరేడుచర్ల పిఎస్.వారు ాసమావేశంలో తెలిపారు.

# పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు

**- మండల పశు వైద్య అధికారి నరేష్ ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, నవంబర్ 4/నిజం చెపుతాం న్యూస్:నేరేడు చర్ల మండల పరిధిలో మేడారం గ్రామంలో మంగళవారం నాడు పశు వులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు జరుగుతున్న సమావేశానికి జిల్లా అధికారి డి శ్రీనివాస్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు మేడారం గ్రామంలో పాడి పశువులకు, మేకలకు, గాలి కుంటూవ్యాధినివారణటీకాలు వేయించాలని అన్నారు పశు వైద్యాధికారిహోహోనరేష్ మాట్లాడుతూ మేడారం గ్రామంలోని రైతులందరూ పాడి పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర



బృందం భుజంగరావు, సాయి కృష్ణ, స్వప్న, వంశీకృష్ణ,పశు వైద్యశాల సిబ్బంది ఇస్మాయిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా 14వ మహాసభలు విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం

**- అధ్యక్ష కార్యదర్శులు తంగెళ్ల వెంకటచంద్ర మద్దెల జ్యోతి**

గరిడేపల్లి నవంబర్ 4 (నిజం చెపుతాం)గరిడేపల్లి మండలంలోని కీతవారి గూడెంలో అఖిలభారత మహిళా సంఘం ఐలిండియా 14వ మహాసభలు జనవరి 25వ తారీకు 28న హైదరాబాదులో జరుగు మహాసభలకు అధ్యక్ష కార్యదర్శులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐద్వా మహిళల సమాన హక్కులకు, ఆస్తి హక్కు చట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధకచట్టం, స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్ల కొరకు ఐద్వా మహత్తరమైన పోరాటాలు చేసి సాధించుకుందని ఇంకోవైపు మహిళలపై పెరుగుతున్న హింస నిరుద్యోగం అభద్రత నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి, విద్యా, వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేదు. పెరుగుతున్న ధరలు, మహిళలను సమస్యల సుడిగుండంలోకి నెట్టేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలే ఈ పరిస్థితి కారణమని కేంద్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలమైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైంది. మేదోవికాసాన్ని, ప్రజాస్వామ్యాన్ని, మనువాదం సహించలేకపోతున్నది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల భాగంలో మహిళలకు ఇస్తామన్న 2500 పథకం జాడే



లేదు. అలాగే పింఛన్ పథకాన్ని కూడా అమలు చేయడం లేదు. గ్యాస్ సబ్సిడీ కూడా మహిళల ఖాతాల్లో జమ కావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలను చైతన్యవంతం చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో సెమినార్లు, సదస్సులు, కళాజాత నిర్వాహణకు ఐద్వా సమాయత్తమవుతుంది. ఈ సందర్భంగా మహిళా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని మహిళల హక్కులే మానవ హక్కులు అని రానున్న కాలంలో సంఘటిత పోరాటాలే మార్గం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాళ్లు సుందరి రమాదేవి, యానాల సుశీల, మహిళా నాయకురాలు భూతం సరిత, ఆవుల సరోజన, ఆవుల సైదమ్మ, పెండెంనాగజ్యోతి, ఆవుల నాగమణి, పెండం నవ్య, పిండం అనిత తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ యుద్ధ సభ కరపత్ర ఆవిష్కరణ

**- బిసి, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, నవంబర్ 4/నిజం చెపుతాం న్యూస్:హుజూర్ నగర్ నియోజకవర్గ బిసి, ఎస్సీ,ఎస్టీ-జేఏసీ ఇంచార్జ్ అవిరెండ్ల నాగేంద్రబాబుమాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 09 న, జరగబోయే బిసి,ఎస్సీ,ఎస్టీ - జేఏసీ ధర్మ యుద్ధ సభ కు బిసి,ఎస్సీ,ఎస్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ నేరేడుచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్ర%శీ% ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణలో 90% మంది బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఉన్నతమైన విద్య, వైద్యం, ఉపాధి , భూమి లేక అంతులేని దుఃఖంతో మరణిస్తున్నారని, దీనికి కారణం ఈ రాష్ట్రంలో ఉన్న భూస్వామ్య పెట్టుబడి దారి అగ్రకుల ( రెడ్డి, రావు, కమ్మ, కరణం, కాపు ) వర్గాలు, రాజ్యాన్ని, వ్యాపారాలను, ఇండస్ట్రీ లను సమస్త సంపదని 10% వర్గాల దగ్గర పెట్టకొని 90% బిసి,ఎస్సీ,ఎస్టీ ప్రజలను బానిసలను చేస్తున్నారని , అందుకే తెలంగాణలో ఉన్న మూడున్నర కోట్ల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజల సకల సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే ఒక్కటే



మార్గమని , అందుకోసమేదావిశారాధన్ మహారాజ్ నాయకత్వంలో బిసి, ఎస్సీ, ఎస్టీ రైట్స్ %ఛ% రాజ్యాధికార సాధన జేఏసీ ఏర్పాటు అయిందని అన్నారు, బిసి, ఎస్సీ, ఎస్టీ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్మ యుద్ధ సభని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బొద్దుపల్లి సుందరయ్య, యామిని వీరయ్య,గుర్రం మార్కండేయ, కొప్పుల లక్ష్మీనారాయణ, ముషం నరసింహ, ఇంజమూరి వెంకటయ్య,కావర్తి శీను, గోపిశెట్టి సతీష్ చంద్రమౌళి శ్రీనివాసు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు నివారణకై డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన. సీఐ చరమందరాజు






హుజూర్ నగర్ నవంబర్ 4 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో రోడ్డు ప్రమాదాల నివారణకై పలు గ్రామాలకు చెందిన గ్రామస్తులకు ఆటో డ్రైవర్లకు లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు పాల్గొన్న వారు ఎస్సై మోహన్ బాబు, ఎంపీడీవో లావణ్య, ఆర్ అండ్ బి, అధికారులు, పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత సిగరెట్లు అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**- సిగరెట్ ప్యాకెట్లు స్వాధీనం**

చౌటుప్పల్,నవంబర్04(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్ర లో ప్రభుత్వంచే నిషేధింపబడిన సిగరెట్ ప్యాకెట్స్ అమ్ముతున్న విశ్వసనీయ సమాచారం మేరకు కే.జానకి రాములు బిసి,రామకృష్ణ ఏఆర్ఎస్ఐ అక్కడికి వెళ్లి వనపర్తి వీరయ్య కిరాణా షాపును తనిఖీ చేయగా 1)ప్యారిస్ సిగరెట్ బిగ్ ప్యాకెట్స్-50,2)హెచ్10 సిగరెట్స్-15 బాక్సులు,3)ఏ-10 సిగరెట్స్-08 బాక్సులు దొరికాయి.






చౌటుప్పల్ పట్టణానికి చెందిన వనపర్తి శివకుమార్(32)ప్రభుత్వంచే నిషేధింపబడిన సిగరెట్ ప్యాకెట్స్ అమ్ముతూ ప్రజల ప్రాణాలకు నష్టం కలిగించే విధంగా అక్రమ లాభార్జన పొందుతున్నాడు.ఇతనిపై చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

హుజూర్ నగర్ నవంబర్ 4 నిజం చెపుతాం న్యూస్ రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ హుజూర్నగర్ లోని సింధు హాస్పిటల్ లో లక్ష్మి అనే మహిళకు మోకాలి సర్జరీ కొరకు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో లంక కిరణ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ తెలియజేశారుఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ మాట్లాడుతూ రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ



సర్వేల ప్రకారం రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చునని అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు,రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, నవీన్, కాశి విశ్వనాథ్, కె సాయి, జయంత్ తదితరులు పాల్గొన్నారు

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రి కార్తీక మాస వేడుకలు

మహబూబాబాద్, నవంబర్, 04, టౌన్ రిపోర్టర్ (నిజ%శీ% న్యూస్) మహబూబాబాద్ లోని కృష్ణవేణి పాఠశాలలో ఈరోజు ప్రీ కార్తీకమాస వేడుకలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి శివుడి ఆకారంలో దీపాలు వెలిగించి, భక్తి శ్రద్ధలతో పూజలు చేసారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ప్రీతీ రెడ్డి లు పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పండుగ విశిష్టతను విద్యార్థులందరికీ తెలియ చేయడం వలన వారికి భక్తి శ్రద్ధలు పెరిగి మంచి అలవాట్లు పెంపొందించుకుంటారని తెలియ చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# వీడియో కాల్స్‌లో నకిలీ పోలీస్ స్టేషన్ సెటప్‌లు

దేశవ్యాప్తంగా కొత్త తరహా సైబర్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) మంగళవారం కీలక సూచనలు జారీ చేసింది. సైబర్ నేరగాళ్లు పోలీసు, సీబీఐ, కస్టమ్స్, ఆదాయ పన్ను శాఖ అధికారులమంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు దోచుకుంటున్నారని హెచ్చరించింది.ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసంలో నేరగాళ్లు మొదట సాధారణ ఫోన్ కాల్ చేసి, ఆ తర్వాత బాధితులను నమ్మించడానికి వీడియో కాల్స్‌కు మారతారు. తాము ప్రభుత్వ అధికారులమని చెప్పి, బాధితులపై లేదా వారి కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్, డ్రగ్స్ రవాణా లేదా పన్ను ఎగవేత వంటి తీవ్రమైన కేసులు నమోదయ్యాయని బెదిరిస్తారు.

# సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

**- కార్పొరేటర్ బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 నిజం చెపుతాంచిలుక నగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ లో సుమారు 23 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో దశలవారీగా సిసి రోడ్డు పనులను పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని డివిజన్ లో సుమారు 85% పనులు పూర్తయినాయని మిగిలిన పనులను కూడా సీవరేజ్ పైప్ లైన్ పనులు పూర్తి అయిన వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీ ఈ వెన్నెల్ గౌడ్, ఏ ఈ రాధిక, వర్కింగ్ స్కెత్రర్ కేదార్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి ,కోకొండ జగన్ , మార్కా శీను, గణేష్ ,ఇంద్రసేనారెడ్డి, సత్యనారాయణ,శ్యామ్ ,బంటి, బస్తీ వాసులు, మొదలుగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,ఐపీఎస్
- 72 గంటల్లోనే కేసు ఛేదించిన వనపర్తి సిఐ బృందం కృషి
- వనపర్తి సీఐ దర్యాప్తుతో వెలుగులోకి వచ్చిన సంచలన హత్య కేసు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 04 (నిజం చెపుతాం)**

వనపర్తి పట్టణ పోలీస్టేషన్ పరిధిలో పానుగల్ రోడ్డు గణేష్ నగర్ కు చెందిన నాగమణి ప్రియుడు శ్రీకాంత్ లను భయంకరమైన హత్య కేసులో నిందితులుగా గుర్తించారు. ప్రియునితో కలిసి ఆమె భర్తను అక్టోబర్ 25వ తేదీన రాత్రి సమయంలో మద్యంతో మత్తెక్కించి, కూలర్ తాడు సహాయంతో కురుమూర్తిని గొంతు బిగించి హత్య చేసి సెల్ఫ్ డ్రైవింగ్ కారును అద్దెకు తీసుకుని శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో శవాన్ని పడేసి, అనుమానం రాకుండా వనపర్తి పట్టణ పోలీస్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కానీ పోలీసుల క్షుణ్ణ దర్యాప్తు, టెక్నికల్ సాక్ష్యాలు, సీసీటీవీ ఆధారాలతో నిందితులు దొరికిపోయారు.నేరం ఎంత చాకచక్యంగా చేసినా నిజం బయటపడుతుందనే విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి.

ఏ 1– కేకుల నాగమణి

ఏ 2– నందిమల్ల శ్రీకాంత్ నందిమల్ల గడ్డ, మెట్టుపల్లి వనపర్తి.ఈ కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సైలు, హరిప్రసాద్, శశిధర్,



చిన్నంబావి ఎస్సై, జగన్,ఎస్పీకార్యాలయం ఎస్సై, రాము, మరియు పోలీసుకానిస్టేబుళ్లు, నవీన్ గౌడ్, అభిషేక్ లను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందజేశారు.ఈ సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సైలు, హరిప్రసాద్, శశిధర్, ఎస్పీ కార్యాలయం ఎస్సై, రాము, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 04 (నిజం చెపుతాం)**

క్రమశిక్షణతో కూడిన విద్యను అవలంబించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెద్దమందడిలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 09.11.2025 రోజు నిర్వహించుకునే లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం, డ్రగ్ అబ్యూస్, సైబర్ క్రైమ్స్ మరియు ఫోక్స్ చట్టం గురించి తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు పరుచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ వారు విద్యార్థులలో చట్టాలపై అవగాహన పెంపొందించటం కోసం రూపొందించిన లఘు చిత్రాలను విద్యార్థులతో కలసి వీక్షించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ15100 టోల్ ఫ్రీ నెంబర్ ను




సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రఘు, శ్రీదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు కళాశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి రూ 7లక్షల ఎల్‌వోసి అందజేత

- ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు
- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 04 (నిజం చెపుతాం)**

ఖిల్లా ఘణపురం మండలం మానాజీపేట గ్రామానికి చెందిన రాజేష్ రెండు సంవత్సరాల కుమారుడు అభిదేవ్ చెవిటి, మూగ ఉన్నాడని గుర్తించారు.ఈ క్రమంలో బాలుడికి చికిత్స చేయించడం కోసం తమ ఆర్థిక పరిస్థితి సరిపోవడం లేదని మాకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతూ బాలుడి కుటుంబ సభ్యులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.బాలుడి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక దృష్టి సాధించిన ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి 7 లక్షల రూపాయల ఎల్‌ఓసి నీ మంజూరు చేయించారు.ఈ నేపద్యంలో మంజూరైన ఎల్ వో సి నీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు



అందజేశారు.తమ కుటుంబా ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తమ బిడ్డ ఆరోగ్య నిమిత్తం 7 లక్షల రూపాయల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి గారికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మనాజిపేట మాజీ సర్పంచ్ సతీష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరం

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు :జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 04 (నిజం చెపుతాం)**

బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని, వాటిని నివారించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్యవివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలియజేశారు.బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసి అధికారులకు తెలియజేయకపోవడం కూడా తప్పేనని అన్నారు. గ్రామస్థాయిలో బాల్యవివాహాలను కట్టడి చేయడంలో ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు, గాని చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. పాలెం గ్రామంలో గత రెండేళ్లుగా ఒక్క బాల్యవివాహం కేసు కూడా నమోదు కాలేదని ఇది అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిలో ఉద్యోగులు ఉంటే వారి ఉద్యోగాలను కోల్పోవడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలను బాగా చదువుకోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గత సంవత్సరం జిల్లాలోని అత్యుత్తమ మార్కులు కనబరిచిందని అలాంటి అమ్మాయిలను ప్రోత్సహిస్తే పదిమందికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే జీవితంలో ఎత్తుకు ఎదగలేరని, అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డిసిపిఓ రాంబాబు, కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సైనిక బలాన్ని పెంచుకుంటున్న
# సామ్రాజ్యవాద దేశాలు

ఈ ఏడాది జూన్ నెలలో నెదర్లాండ్స్ దేశంలోని హేగ్ నగరంలో నాటో దేశాల శిఖరాగ్ర సమావేశం జరిగింది. సైనిక వ్యయాలను తమ జిడిపి లో కనీసం 5 శాతానికి తగ్గకుండా ఉండేలా 2035 నాటికి పెంచాలని అక్కడ అన్ని సభ్యదేశాలూ ఒక అంగీకారానికి వచ్చాయి. ప్రస్తుతం అమెరికా సైనిక వ్యయం ఆ దేశపు జిడిపిలో 3.5 శాతం ఉంది. యూరోపియన్ యూనియన్ (ఇ.యు) సైనిక వ్యయం 1.9 శాతం ఉంది. అంటే, రానున్న రోజుల్లో అమెరికా, ఇ.యు దేశాలు తమ సైనిక వ్యయాన్ని గణనీయంగా పెంచబోతున్నాయన్న మాట. ఇక జపాన్ సైనిక వ్యయం ఆ దేశపు జిడిపిలో ఒక శాతానికి మించకుండా గతంలో ఆంక్షలు ఉండేవి. వాటిని క్రమంగా జపాన్ ఉల్లంఘిస్తూ వచ్చింది. తాజాగా ప్రధాని బాధ్యత తీసుకున్న సానే తకైచీ తమ సైనిక వ్యయాన్ని ఇప్పుడున్న 1.8 శాతం నుండి 2 శాతానికి పెంచనున్నట్టు ప్రకటించారు. సామ్రాజ్యవాద దేశాలన్నీ ఈ విధంగా కూడబలుక్కుని తమ సైనిక వ్యయాలను పెంచడానికి పూనుకోవడం సైనికీకరణ వేగం పుంజుకోడానికి దారి తీస్తుంది. ఇది ఒక కొత్త పరిణామం.తమ సైనికీకరణ వేగాన్ని పెంచుకోడాన్ని సమర్థించుకుంటూ నానా రకాల వాదనలనూ ముందుకు తెస్తున్నారు. ముఖ్యంగా రష్యా నుండి ప్రమాదం పొంచివుందన్న వాదన చేస్తున్నారు. రష్యా తన సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు పూనుకుందని, ఉక్రెయిన్ ను ఆక్రమించుకోడానికి సాగిస్తున్న యుద్ధం అందులో భాగమేనని సామ్రాజ్యవాదుల ప్రచార సాధనాలు కోడై కూస్తున్నాయి. నిజానికి విస్తరణకు ప్రయత్నాలను ప్రారంభించినదే సామ్రాజ్యవాద కూటమి. గతంలో రష్యా అధ్యక్షుడు గోర్బచేవ్ కు క్లింటన్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తూ రష్యా సరిహద్దు వరకూ ఉన్న దేశాలన్నింటికీ నాటో సభ్యత్వాన్ని ఇచ్చి రష్యాను సైనికపరంగా చుట్టుముట్టింది సామ్రాజ్యవాదులే. ఆ సమయంలో మిన్స్క్ లో జరిగిన సమావేశంలో ఉక్రెయిన్, రష్యా దేశాలు తమ ఉభయుల మధ్యా ఎటువంటి సైనిక ఘర్షణా ఉండకూడదని ఒప్పందం చేసుకోడానికి సిద్ధపడ్డాయి. అప్పటి బ్రిటిష్ ప్రధాని బోరిస్ జాన్సన్ పనిగట్టుకుని ఉక్రెయిన్ రాజధాని కీవ్ కు పయనమై అటువంటి ఒప్పందం చేసుకోవద్దని ఉక్రెయిన్ ను వెనక్కి లాగాడు. ఆ ఒప్పందమే గనుక జరిగివుంటే ఇప్పుడు ఉక్రెయిన్, రష్యాలు ఇలా యుద్ధంలో చిక్కుకునేవే కావు. ఇదంతా సామ్రాజ్యవాదుల కుట్ర. ఎవరు విస్తరణ కాంక్షతో వ్యవహరిస్తున్నారో దీనిని బట్టే అర్థం అవుతోంది. తమ యుద్ధ కాంక్షలను సమర్థించుకోడానికే ఇప్పుడు వాళ్ళు రష్యా బూచిని సాకుగా చూపిస్తున్నారు.ఇటువంటి ప్రచారాన్ని యూరప్‌లో ఎవరైనా ప్రశ్నిస్తే వెంటనే వాళ్ళని రష్యన్ ఏజంట్లుగా, పుతిన్ కు తాబేదార్లుగా చిత్రిస్తున్నారు. సహ్రా వేజెన్‌నెక్ట్ జర్మనీలో వామపక్ష నాయకురాలు. డై లింక్ అనే పార్టీ నుండి విడగొట్టుకుని ఇటీవల వేరే పార్టీని ప్రారంభించారు. యూరప్ దేశాల భద్రత రష్యాతో స్నేహం ద్వారా మాత్రమే సాధ్యం అని, రష్యా దురాక్రమణదారు కాదని ఆమె ప్రకటించారు. దాంతో ఆమెను జర్మన్ మీడియా యావత్తూ రష్యన్ ఏజంటుగా ముద్ర వేసి దాడి చేస్తోంది.నిజానికి యూరప్ దేశాలు రష్యా పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోంది. రష్యాపై సామ్రాజ్యవాద దేశాలు విధించిన ఆంక్షల ఫలితంగా ఈ దేశాలు అంతవరకూ చౌకగా రష్యా నుంచి వచ్చే చమురు బదులు ఎక్కువ ఖరీదైన అమెరికన్ చమురును బలవంతాన కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. దాని వలన యూరప్ దేశాల్లో జీవన వ్యయం బాగా పెరిగిపోయింది. కార్మిక వర్గాన్ని అది మరిన్ని భారాల వైపు నెట్టింది. పైగా జర్మనీ వంటి దేశాలు తయారు చేసే ఉత్పత్తుల ఖరీదు పెరిగిపోయింది. ఆ సరుకులు అంతర్జాతీయ పోటీలో నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. దానివలన జర్మనీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి వచ్చింది. ఉన్న పరిశ్రమలే మూతవేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఈ ఆంక్షల వలన అమెరికా తన చమురును మరింత ఎక్కువగా యూరప్‌కు అమ్ముకోగలిగింది. కాని యూరప్ దేశాలకు నష్టమే కలిగింది. అయినప్పటికీ అవి తమ స్వంత ప్రయోజనాలను బలి చేసుకుంటూ అమెరికా ఆంక్షలను వ్యతిరేకించకుండా పూర్తిగా లొంగిపోవడం విచిత్రం.మరోపక్క డొనాల్డ్ ట్రంప్ వెనిజులాలో కూడా ఎలాగైనా సైనిక జోక్యం చేసుకోవాలని, అక్కడ తమ తొత్తు ప్రభుత్వాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఇందుకోసం అక్కడ ఉన్న వామపక్ష అధ్యక్షుడు నికొలస్ మదురోను "మాదకద్రవ్యాల రవాణా చేసే ఉగ్రవాది" అని, మాదక ద్రవ్యాల వ్యాపారుల ముఠాకు నాయకుడు అని ముద్ర వేసి అప్రదిష్టపాలు చేసే ప్రచారానికి స్వయంగా ట్రంప్ పాల్పడ్డాడు. నిజానికి విక్టర్ హ్యూగో చావెజ్‌కు, బొలివేరియన్ విప్లవ స్ఫూర్తికి వారసుడిగా అక్కడ మదురో ఉన్నాడు. అయినా సరే ట్రంప్ ఇటువంటి తప్పుడు ప్రచారానికి దిగాడు. వెనిజులా కూడా సహజ వనరులు సమృద్ధిగా ఉన్న దేశం. దానికి తోడు సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని సవాలు చేస్తున్న బ్రిక్స్ కూటమితో వెనిజులా కలిసి వ్యవహరిస్తోంది. అందుకే ట్రంప్ ఈ కుట్రకు పాల్పడుతున్నాడు.ఇటువంటి పరిస్థితి ఏర్పడడానికి ఒక కారణం ఇప్పుడు యూరప్ దేశాల ప్రభుత్వాలకు నాయకత్వం వహిస్తున్న శక్తులే. ఈ నాయకుల్లో ఎక్కువమంది పెట్టుబడిదారులే. వారంతా అమెరికన్ పెట్టుబడిదారీ వ్యవస్థతో సన్నిహితంగా పెనువేసుకుని వున్నవారే. ఉదాహరణకు: అమెరికన్ బహుళజాతి పెట్టుబడుల కంపెనీ అయిన బ్లాక్‌రాక్ కు అనుబంధం గా ఉన్న జర్మన్ సంస్థ బోర్డుకు చైర్మన్‌గా వ్యవహరించిన ఫ్రెడరిక్ మెర్జ్ ఇప్పుడు జర్మనీ చాన్సలర్‌గా ఉన్నాడు. ఇప్పుడున్న యూరోపియన్ దేశాల నాయకత్వం అమెరికన్ వ్యాపార ప్రయోజనాలను వ్యతిరేకించి యూరోపియన్ దేశాల ప్రయోజనాలను సంరక్షించగల స్థితిలో లేదు. గతంలో చార్లెస్ డి గాల్ (ఫ్రాన్స్), విల్లీ బ్రాండ్ట్ (జర్మనీ) వంటి నాయకులు తమ తమ దేశాల ప్రయోజనాల కోసం అమెరికాతో తలపడగలిగారు. ఇప్పటి యూరోపియన్ నాయకులలో అటువంటి తెగువ లేదు.అయితే, యూరోపియన్ దేశాలు ఇప్పుడు ఆర్థికంగా చేసుకుంటున్న ఆత్మహత్య వైనాన్ని ఇదొక్కటే వివరించలేదు. రష్యాలో ఇప్పుడున్న ప్రభుత్వాన్ని కూలదోసేవరకూ ఎలాగైనా ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని కొనసాగించి రష్యాలో కూడా ఉక్రెయిన్‌లో మాదిరిగానే తమ తాబేదారులను అధికారంలో కూర్చోబెడితే అప్పుడు అమెరికాకు, యూరప్ దేశాలకు రష్యాలో ఉన్న అపారమైన సహజ సంపద అంతా చేజిక్కుతుంది. ఇప్పుడు చైనా, ఇరాన్ తదితర దేశాలతో కూటమిగా వ్యవహరిస్తున్న రష్యాను దెబ్బ తీయగలిగితే, పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదపు పెత్తనానికి ఆ కూటమి నుండి ఎందురౌతున్న సవాలు బలహీన పడుతుంది. ఇదే సామ్రాజ్యవాదుల అసలు కుతంత్రం.

మరోపక్క డొనాల్డ్ ట్రంప్ వెనిజులాలో కూడా ఎలాగైనా సైనిక జోక్యం చేసుకోవాలని, అక్కడ తమ తొత్తు ప్రభుత్వాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఇందుకోసం అక్కడ ఉన్న వామపక్ష అధ్యక్షుడు నికొలస్ మదురోను "మాదకద్రవ్యాల రవాణా చేసే ఉగ్రవాది" అని, మాదక ద్రవ్యాల వ్యాపారుల ముఠాకు నాయకుడు అని ముద్ర వేసి అప్రదిష్టపాలు చేసే ప్రచారానికి స్వయంగా ట్రంప్ పాల్పడ్డాడు. నిజానికి విక్టర్ హ్యూగో చావెజ్‌కు, బొలివేరియన్ విప్లవ స్ఫూర్తికి వారసుడిగా అక్కడ మదురో ఉన్నాడు. అయినా సరే ట్రంప్ ఇటువంటి తప్పుడు ప్రచారానికి దిగాడు. వెనిజులా కూడా సహజ వనరులు సమృద్ధిగా ఉన్న దేశం. దానికి తోడు సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని సవాలు చేస్తున్న బ్రిక్స్ కూటమితో వెనిజులా కలిసి వ్యవహరిస్తోంది. అందుకే ట్రంప్ ఈ కుట్రకు పాల్పడుతున్నాడు.